పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 55 | మంగళవారం 26-5-2026 | పేజీలు 12 | వెల 5/-

## అంత సెంటిమెంటల్‌గా ఉండొద్దు!

**కాక్రోచ్ పార్టీపై అత్యవసరంగా దర్యాప్తు జరిపించాలన్న పిటిషన్‌పై సీజేఐ వ్యాఖ్య**




**హైదరాబాద్, మే 25 మీడియా టుడే**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' కార్యకలాపాలపై అత్యవసరంగా దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎన్‌కే గోస్వామి అనే న్యాయవాది దాఖలు చేసిన రిట్ పిటిషన్ సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ.. ఈ అంశాన్ని అంత సెంటిమెంటల్‌గా (భావోద్వేగపూరితంగా) తీసుకోవద్దని పిటిషనర్‌కు సూచించారు. కాగా, ఇదే ధర్మాసనం ముందుకు మరో పిటిషన్ కూడా వచ్చింది. నకిలీ పట్టాలతో కొందరు న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్నారని, దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని మరో న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. కోర్టులో విచారణ సందర్భంగా వ్యక్తమయ్యే పరిశీలనలు, వ్యాఖ్యలను బయట ప్రచారం కోసం కొందరు వాడుకుంటున్నారని, ఈ ధోరణిని అడ్డుకోవాలని కోరారు. దీనిని కూడా.. 'అంత తొందరేమీ లేదు.. మేం పరిశీలిస్తాం' అని పేర్కొంటూ సీజేఐ పక్కనపెట్టారు.

తనకు సీనియర్ న్యాయవాది హోదాను ఇవ్వాలని కోరుతూ ఓ లాయర్ దాఖలు చేసిన పిటిసన్ మీద మే 15న విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ 'బొద్దింకలు, పరాన్నజీవులు' అంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. నకిలీ డిగ్రీలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న వారిని ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు.

# గింజ కూడా కొనట్లే..

**పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై కేంద్రాన్ని ప్రశ్నించాలి**
**బెంగాల్ ఎన్నికల వల్లే హమాలీల కొరత ఏర్పడింది**
**రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొంటాం**
**వామపక్ష నేతలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**
**40 లక్షల టన్నులపైగా ధాన్యం రోడ్లపైనే ఉంది**
**వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం: సీపీఎం**
**సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్**



**హైదరాబాద్, మే 25 మీడియా టుడే**
వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిన కేంద్రం.. ఒక్క గింజనూ కొనడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పండిన పంటలో 30శాతమైనా సేకరించడం లేదని, పంట ఉత్పత్తుల కొనుగోలుపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సోమవారం పలువురు వామపక్ష నేతలు సీఎంతో సమావేశమై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీఇచ్చారు. బెంగాల్ ఎన్నికల వల్ల హ మాలీల కొరత ఏర్పడిందని తెలిపారు.

ఎండల వల్ల మధ్యాహ్న సమయంలో పనులు జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నామని చెప్పారు. రూ.500బోనస్ ఇచ్చి సన్న వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని, నష్టం వస్తుందని తెలిసినా తాము మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. కేంద్రం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టంచేశారు. కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బీఆర్ఎస్, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని, మూసీ నిర్వాసితులకు స్థానికంగానే ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం తెలిపారు. మూసీ ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు నాణ్యమైన జీవన సదుపాయాలు కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. కాగా, ప్రభుత్వవిద్యను ప్రక్షాళన చేస్తామని సీఎం స్పష్టంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఆరుట్ల స్కూల్‌ను ఒక సారి సందర్శించాలని సీపీఎం నాయకులకు సూచించారు. అంతకుముందు పలు అంశాలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలో ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం 40 లక్షల టన్నుల ధాన్యం రోడ్లపై ఉందని, వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ మేరకు సీఎం స్పందిస్తూ.. ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. కనీస వేతన సవరణలు అన్‌స్కిల్డ్ వర్కర్లకు మాత్రమే ఉపయోగపడేలా ఉన్నాయని, స్కిల్డ్, హైస్కిల్డ్ కార్మికులకు ఉపయోగం లేదని సీఎంకు వివరించగా.. పరిశీలించాలని అప్పటికప్పుడు అధికారులను ఆదేశించారని పేర్కొంది. ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారని, పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరగా.. నెలలోగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వివరించింది. సీపీఎం నాయకుడు సామినేని రామారావు హత్యపై సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పినట్లు వెల్లడించింది.

**భూదాన్ భూముల్లో పేదలకు పట్టాలివ్వండి: సీపీఐ**
భూధాన్ భూములు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సీఎంను కోరింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక చేపట్టాలని, మొక్కజొన్న రైతులకు బకాయిలు చెల్లించాలని కోరింది.

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేస్తే చంద్రబాబు ఇంటిని ముట్టడిస్తాం

**ఏపీ ప్రభుత్వానికి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత హెచ్చరిక**



**హైదరాబాద్, మే 25 :** ఏపీ ప్రభుత్వం ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను హైదరాబాద్‌లోనే అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తోందని.. అదే జరిగితే ఏపీ సీఎం చంద్రబాబు ఇంటిని ముట్టడిస్తామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను జనసేన పార్టీ, ఏపీ పోలీసులు, ఆ రాష్ట్ర ప్రభుత్వం కేసుల పేరుతో వేధిస్తున్నాయని సోమవారం ఎక్స్'వేదికగా ఆమె మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా రాజకీయ విశ్లేషణలు చేసే నాగేశ్వర్‌పై కావాలనే అక్రమ కేసులు బనాయిస్తూ కుట్రలు చేస్తున్నారన్నారు. తెలంగాణ సమాజం, తెలుగు ప్రజలు గౌరవించే మేధావిపై ఏపీ ప్రభుత్వం కేసులు నమోదుచేసి వేధింపులకు గురిచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కాగా, వడదెబ్బ మృతుడి కుటుంబానికి భద్రాచలం ప్రభుత్వాసుపత్రిలో మార్చురీ వాహనం ఇవ్వకపోవటంతో... కిలోమీటర్‌కు పైగా మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లిన ఘటనపై కవిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఉదంతంతో రేవంత్‌రెడ్డిది అమానవీయ ప్రభుత్వమని, పేదలపట్ల ఎంత నిర్దయగా ఉందో అర్థమవుతోందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# గాలివాన బీభత్సం పలు జిల్లాల్లో తీవ్ర విధ్వంసం

**నేలకొరిగిన తోటపంటలు, విద్యుత్ స్తంభాలు**



**హైదరాబాద్, మే 25 : మీడియా టుడే**
రాష్ట్రంలో సోమవారం పలుచోట్ల గాలివాన బీభత్సం సృష్టించింది. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మక్కలు తడిసిపోయాయి. గాలిదుమారానికి తోటపంటలు, భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోయింది. పత్తిపాక ఎక్స్‌రోడ్ సమీపంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. ఎలిగేడు మండలం రాములపల్లి బైపాస్ రోడ్డు వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూలింది. కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్, రాజన్నపేట, గుంటపల్లిచెరువుతండా గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి. ఇల్లంతకుంట మండలంలోని కేసన్నపల్లె, పత్తికుంటపల్లె, గాలిపెల్లి, జవారిపేట తదితర గ్రామాల్లో ఈదురుగాలితో వడగళ్లవాన కురిసింది. మండలంలో ఈదురుగాలులకు 30 విద్యుత్ స్తంభాలు, 5 ట్రాన్స్‌ఫార్మర్లు విరిగి కిందపడ్డాయని ఎన్పీడీసీఎల్ ఏఈ నగేష్ తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ గాలివాన విధ్వంసం సృష్టించింది. పలుచోట్ల వడగళ్ల వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా అడ్లూరు, శోభనాద్రిగూడెం, తమ్మారం, జాన్‌పహాడ్ తదితర ప్రాంతాల్లో గాలుల ధాటికి ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక, కంచనపల్లిలో వడగళ్ల వాన కురిసింది. పలుచోట్ల చెట్లు రోడ్లకు అడ్డంగా పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**రైతులకు తీవ్ర నష్టం**
గాలివానతో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో కొనుగోలు కేంద్రాల్లోని మొక్కజొన్నలు, ధాన్యం తడిసిపోయాయి. మెదక్‌లో వృక్షా లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మార్కెట్ యార్డులో ధాన్యం తడిసింది. చాలాప్రాంతాల్లో 3 గంటలపాటు కరెంట్ నిలిచిపోయింది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం, కోహీర్ మండలాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సిద్దిపేట జిల్లా కుందనవానిపల్లి, మైసమ్మవాగు తండా, గండిపల్లి, చౌటకుంట తండాలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్, పోచారం ఎదులాబాద్ డివిజన్లలో గాలివాన తీవ్ర నష్టం కలిగించింది. వికారాబాద్ జిల్లా మర్పల్లిలో గాలివానతో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గొల్లపల్లిలో సోమవారం ఓల్లాల లక్ష్మయ్య (60) అనే గొర్రెల కాపరిపై గోడ కూలి మృతి చెందాడు.

# మళ్లీ భారీగా పెట్రో బాదుడు!

**లీటరు పెట్రోల్‌పై రూ.2.61**
**డీజిల్‌పై రూ.2.71 పెంపు**
**2 వారాల్లోపే నాలుగోసారి పెంచిన వైనం**
**మొత్తంగా లీటరుకు రూ.7.50 పెరుగుదల**
**అంతర్జాతీయంగా ముడిచమురు ధర తగ్గిన రోజే దేశంలో భారీగా పెంపు!**
**ధరలు పెంచే మనిషి మళ్లీ బాదారు: రాహుల్**
**సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ సర్కారు పెట్రోల్ చల్లుతోంది: ఖర్గే**



**న్యూఢిల్లీ, మే 25: మీడియా టుడే**
దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. ఈసారి చమురు సంస్థలు భారీగా పెంచేశాయి. సోమవారం లీటరు పెట్రోల్‌పై రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 చొప్పున బాదేశాయి. రెండు వారాల్లోపే నాలుగోసారి ధరలు పెంచాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరిందని, 60 రోజులు హోర్ముజ్‌ను తెరుస్తారన్న వార్తల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధర దాదాపు 5 శాతం పడిపోయింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర సోమవారం ఒక దశలో 95.41 డాలర్లకు తగ్గగా.. దేశంలోని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రో ధరలను భారీగా పెంచడం గమనార్హం. తాజా పెంపుతో పెట్రో ధరలు గరిష్ఠ స్థాయికి చేరాయి. రెండున్నరేళ్ల పాటు దేశంలో పెట్రో ధరలను పెంచలేదు. చివరిసారిగా 2024లో సార్వత్రిక ఎన్నికల ముందు పెట్రో ధరలు లీటరుకు రూ. 2 చొప్పున తగ్గించారు. కాగా, ఈ నెల 15 నుంచి ఇప్పటి వరకు నాలుగుసార్లు ధరలు పెంచారు. తాజా పెంపుతో పెట్రో ధరలు మొత్తంగా లీటరుపై రూ. 7.50 పెరిగినట్లయింది. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ. 102.12కు, డీజిల్ రూ. 95.20కు.. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 115.58, డీజిల్ రూ. 103.74కు చేరాయి. అమెరికా–ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి క్రూడాయిల్ ధరలు 50 శాతంపైగా పెరిగాయని.. అయినా ఆ భారం ప్రజలపై వేయలేదని చమురు సంస్థలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం ముప్పును తప్పించేందుకు కేంద్ర ఆదేశాల మేరకే ధరలు పెంచలేదని అంటున్నాయి. తాజాగా అంతర్జాతీయంగా చమురు ధర కేవలం 5 శాతమే తగ్గిందని చెబుతున్నాయి. ప్రతిపక్షాలు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. కీలకమైన రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసేవరకు ఆగి, ఇప్పుడు భారీగా ధరలు పెంచేస్తోందని ఆరోపిస్తున్నాయి.

**ధరలు పెంచే మనిషి మళ్లీ బాదేశారు!: రాహుల్**
మళ్లీ పెట్రో ధరలు పెంచిన నేపథ్యంలో ప్రధాని మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ధరలు పెంచే మనిషి' మళ్లీ బాదేశారంటూ సోమవారం ఘాటు విమర్శలు చేశారు. "మోదీకి ఒకటే పని. అదేంటంటే ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం. ఇతర సమయాల్లో జనాల జేబులు గుల్ల చేయడం" అని రాహుల్ ఆరోపించారు. దేశంలో ఆర్థిక తుఫాను వస్తుందని కొన్ని నెలల నుంచే తాను హెచ్చరిస్తున్నానని.. మోదీ మాత్రం ఎన్నికల హడావుడిలో, అవి ముగిసిన తర్వాత పెట్రో ధరలు పెంచడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.

**ఈ దోపిడీతో లాభపడుతున్నదెవరు?: ఖర్గే**
దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న పెట్రో ధరలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ. 71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ. 102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల్లోపే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగోసారి పెంచారని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని చెప్పారు. 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ. 43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు వరసగా 5.8, 4.4, 3.9 శాతం పెరిగాయని.. ప్రజల కంటే కంపెనీల లాభాలకే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు.

**ఈవీ ద్విచక్ర వాహనాలకు సబ్సిడీ పెంపు!**
దేశంలో పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించడంలో భాగంగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలపై ఇస్తున్న సబ్సిడీలను మరింత పెంచాలని కేంద్రం యోచిస్తోంది. చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునే దిశగా ప్రతిష్ఠాత్మక పీఎం ఈ–డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల సబ్సిడీల కోసం భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు నిధులను కోరాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదన పరిశీలనలో ఉందని.. అయితే నిధుల మొత్తం ఎంతనేది ఇంకా నిర్ణయించలేదని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఓ ఉన్నతాధికారి తెలిపారు. 'గత 2 నెలలుగా దీనిపై చర్చ జరుగుతోంది' అని సంబంధిత అధికార వర్గాలు వెల్లడించాయి. 2024లో పీఎం ఈ–డ్రైవ్ పథకాన్ని ప్రారంభించినప్పుడు 24.7 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను సబ్సిడీ కింద ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ నెల 24 నాటికే 23.5 లక్షల వాహనాలను సబ్సిడీ కింద అందజేసినట్లు సమాచారం. ఇక గత ఆర్థిక సంవత్సరం చివరివరకు పీఎం ఈ–డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల సబ్సిడీ కోసం రూ. 10,900 కోట్లు కేటాయించగా.. వాటిని ఈ జూలై చివరి వరకు పొడిగించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మేరకు ఈ పథకానికి కేవలం రూ. 1,500 కోట్లు మాత్రమే కేటాయించారు. అయితే కొత్త ప్రతిపాదన అమల్లోకి వస్తే బడ్జెట్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది. ఇక ఈ నెల మొదటి అర్ధభాగంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్లు గతేడాదితో పోలిస్తే 13.5శాతం పెరిగాయి.

# కృష్ణా, భీమా నదులపై ఉమ్మడి బ్యారేజీలు!

**తెలంగాణ, కర్ణాటక మంత్రులు ఉత్తమ్, బోసురాజు చర్చలు**
**అధ్యయనానికి సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయం**
**కృష్ణానీటి గరిష్ఠ వినియోగంపై చర్చించాం: మంత్రి ఉత్తమ్**
**తెలంగాణ నిధులిస్తే ఆర్డీఎస్‌ను ఆధునీకరిస్తామన్న బోసురాజు**



**హైదరాబాద్, మే 25 మీడియా టుడే**
కృష్ణా జలాల గరిష్ఠ వినియోగం కోసం కృష్ణా, భీమా నదులపై ఉమ్మడి బ్యారేజీలు నిర్మించే అంశంపై తెలంగాణ, కర్ణాటక మంత్రులు సోమవారం చర్చలు జరిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల తాగు, సాగునీటి అవసరాల కోసం కృష్ణా నదిపై కొల్హార వద్ద ఒక బ్యారేజీ కమ్ బ్రిడ్జి.. భీమా నదిపై తంగిడి వద్ద మరో బ్యారేజీ నిర్మించే అంశంపై చర్చించారు. కొల్హార వద్ద బ్యారేజీ కమ్ బ్రిడ్జి నిర్మిస్తే.. ఎడమవైపు తెలంగాణ, కుడి వైపు కర్ణాటక లాభపడతాయని కర్ణాటక మంత్రి ప్రతిపాదించారు. భీమాపై తంగిడి వద్ద 0.5 టీఎంసీల సామర్థ్యంతో బ్యారేజీ నిర్మిస్తే ఇరు రాష్ట్రాల తాగు, సాగునీటి అవసరాలు తీరుతాయని చెప్పారు. బ్యారేజీల నిర్మాణంపై విస్తృతంగా చర్చించేందుకు సంయుక్త కమిటీ వేయాలని మంత్రులు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆర్డీఎస్ ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆ ప్రాంత ఎమ్మెల్యేలు కోరగా.. తెలంగాణ ప్రభుత్వం నిధులిస్తే వెంటనే పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని కర్ణాటక మంత్రి తెలిపారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పరస్పర అవగాహనతో కృష్ణా జలాలను గరిష్ఠంగా వినియోగించుకొనే అంశంపై చర్చలు జరిపినట్లు చెప్పారు. తాగు, సాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం కలగకుండా.. ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండేలా చర్చలు జరిగాయన్నారు. ఈ చర్చల సారాంశాన్ని సీఎం ఎ.రేవంత్‌రెడ్డికి వివరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, రాయచూరు లోకసభ సభ్యుడు జి. కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రికెటర్ల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కోదాడ అకాడమీ

## రూ.1.50 లక్షల క్రీడా సామాగ్రి పంపిణీ



కోదాడ, మే 25 (మీడియా టుడే)-:
యువ క్రికెటర్ల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కోదాడ అకాడమీ సేవలు అభినందనీయమని డాక్టర్ కొత్తపల్లి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఉన్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ క్రికెట్ అకాడమీలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్--2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోందని అన్నారు. అనంతరం అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్ సుమారు రూ.1.50 లక్షల విలువైన క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు ఘనంగా అందజేశారు... కోదాడ ప్రాంతంలో అపారమైన క్రికెట్ ప్రతిభ దాగి ఉందని పేర్కొన్నారు. సరైన శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు తయారవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. యువ క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.ప్రపంచ క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఫిట్నెస్, డిసిప్లిన్ ప్రతి యువ క్రీడాకారుడికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని తెలిపారు.క్యాంప్ విజయవంతంగా నిర్వహించేందుకు విశేష సహకారం అందించిన నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమిరుద్దీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.గత విద్యా సంవత్సరంలో కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన సుమారు 44 మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అకాడమీకి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయాల వెనుక అకాడమీ కోచ్ సిద్దిఖ్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. అహర్నిశలు శ్రమిస్తూ యువ క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఆయన సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, డాక్టర్ నందకిషోర్, మెట్టు శంకర్, జబ్బర్, భట్టు కేవల్ పంత్, బుల్లయ్య, రామలింగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే

## -కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ల జాతీయ సమావేశంలో డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 25 :
కాంగ్రెస్సేతర రాష్ట్రాల్లో దళితులకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ఆ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణస్పష్టంచేశారు సోమవారం ఢిల్లీలోని ఇందిరా భవన్ లో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్ అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్ పర్సన్ల జాతీయస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని కీలక ప్రసంగం చేశారు.ఎస్సీలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలను కొన్ని రాష్ట్రాల్లో, ముఖ్యంగా కాంగ్రెస్సేతర రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల దళితులకు అన్యాయం జరుగుతున్నదని, ఈ దృష్ట్యా ఆయా పథకాల అమలు బాధ్యత నూటికి నూరు పాళ్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేనని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మూల సూత్రాలని ఆయన గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచే యాలని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ నాయకులు కీలక పాత్ర పోషించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఎస్సీ సెల్‌ను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.




# పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..రైతులు అధైర్య పడొద్దు**

**10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా(మీడియాటుడే)మే 25
రైతులు అధైర్య పడద్దని , ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సాపూర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఎం సి ఎస్ జగదీష్ ,డి ఎస్ ఓ నిత్యానంద్ తాహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 25 :
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.?సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 40 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు.?ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలుచేపట్టాలనిస్పష్టంచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సమయపాలనతో కూడిన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి తప్పకుండా రశీదు అందజేయాలన్నారు. దీని ద్వారా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.?ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించి, నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించినా, కాలయాపన చేసినా అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి, ఆర్డీవో హరికృష్ణ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశీయ సాంప్రదాయ కళలకు ప్రతికలైన నృత్య సంగీత ప్రదర్శనలు ఆధ్యాత్మిక వాతావరణం అహ్లాద కరంగా భక్తులను మంత్రముగ్ధులను చేశాయి

## రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ అధికారులు కార్యక్రమాల నిర్వహణలో విశేష శ్రద్ధ వహించారు"




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/ కాళేశ్వరం మీడియా టుడే మే 25
కాళేశ్వరం లో జరుగుతున్న అంత్య పుష్కరాల్లో భాగంగా ఆదివారం రాత్రి త్రివేణి సంగమంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. దేశీయ సాంప్రదాయ కళలకు ప్రతీకలైన వివిధ నృత్య, సంగీత ప్రదర్శనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చాయి.కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ కళాకారుల నృత్యాలు ప్రదర్శించగా, పుష్కరాలకు విచ్చేసిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆస్వాదించారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందంతో పాటు సాంస్కృతిక వైభవాన్ని కూడా అందించాయి.భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై నిర్వహించిన ఈ కార్యక్రమాలు పుష్కరాల సందడిని మరింత పెంచాయి. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ అధికారులు కార్యక్రమాల నిర్వహణలో విశేష శ్రద్ధ చూపించారు .పుష్కరాలకు విచ్చేసే భక్తులకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత గాఢం చేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు పలువురు పల రకాలుగా సంబోధించుకున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరం

## - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లపై హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో ఎల్లయ్య,ఆర్ ఛ బీ శాఖ అధికారి వేణు,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు ,జాతీయ రహదారి అధికారులు ,రవాణా శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ,పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సారు VOA లను కనీసం వేతనం 26 వేలు వేతనం ఇవ్వండి



తానూర్ మే 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
మండలం కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐకెపి వివోఏ వారు విధులు బహిష్కరించి ఆరు డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నారు. 25 సంవత్సరాలు నుంచి చాలీచాలని వేతనంతో పనులు చేస్తున్నామని మాకు ఎప్పుడైనా రోజులకు జీతాలు ఖర్చులకే సరిపోవడంతో లేదని నిత్యావసర సరుకులు పెరిగి పోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని ఐకెపి వివోఏ వారు అన్నారు, 26 వేలు వేతనంతో సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐకెపి పాలసీని వర్తింపు చేయాలి, అర్హులైన ఐకెపి వివోఏ లను ఐకెపి లుగా పదోన్నతి కల్పించాలి,ఐకెపి వివోఏ లను 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి,ట్యాబ్ తో పాటు నెట్ సౌకర్యం కల్పించాలి,58 ఏళ్ల ను సవరించాలని కోరారు.

మీడియా టుడే
మంగళవారం, మే 26, 2026

# మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే25( మీడియా టుడే ):** రైస్ మిల్లర్లు యాసంగి వరి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పాలనాధికారి చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి రైస్ మిల్లర్లు, వాహనాల కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం దిగుమతి వేగవంతంగా చేయాలని, జాప్యం ఉండకూడదని తెలిపారు. హమాలీల కొరత లేకుండా స్థానికంగా ఉన్న హమాలీలను వినియోగించుకోవాలని, ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలను అందుబాటులో ఉంచాలని అవసరం మేరకు స్థానికంగా ఉన్న వాహనాలను వినియోగించుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, గోనె సంచుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన దగాకోరు కాంగ్రెస్ సర్కార్

**కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా?**

**ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

**సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రం పరిశీలన**

**వారంలోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచినా రైతాంగానికి చేసింది శూన్యమని, నమ్మి ఓటేసిన రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పౌర సరఫరా అధికారి జయశ్రీ తో ఫోన్ లో మాట్లాడారు. రైస్ మిల్లర్ల లోడింగ్, అన్లోడింగ్ సమస్యలపై ఆరా తీశారు. మిల్లర్ల మిల్లింగ్ కెపాసిటీ ఎంత? అందులో పారా బాయిల్డ్ రైస్, రా రైస్ మిల్లింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ చొరవతో స్పందించిన అధికారులు.. ఈ రోజు నుంచి రోజుకు నాలుగు లారీల చొప్పున పంపించి, వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే విడతలో సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ రైతులను అప్పులపాలు చేసిందన్నారు. ' పెట్టుబడి సాయం 'రైతు భరోసా' ఊసే లేదు. చివరికి అడిగినంత 'యూరియా' కూడా సకాలంలో సరఫరా చేయలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే నాథుడే లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వారాల తరబడి కళ్లాల పైనే మొలకెత్తుతోంది. అకాల వర్షాలకు వడ్లు తడిసి ముద్దవుతుంటే, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు ప్రభుత్వ యంత్రాంగానికి తీరిక లేదు. తేమ శాతం నెపంతో క్వింటాకు 3 నుండి 5 కిలోల వరకు 'తరుగు' పేరిట మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నారు. నాణ్యత తగ్గిందనే సాకుతో కనీస మద్దతు ధర కంటే తక్కువకే కొంటూ రైతుల శ్రమను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ల కోసం రైతులు రోజుల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సి వస్తోంది. రాత్రింబవళ్లు చలికి, ఎండకు ఎండి, పాము కాట్లకు భయపడుతూ ధాన్యం కుప్పల వద్దే కాపలా కాయాల్సిన దుస్థితి వచ్చింది. కనీసం ధాన్యం నింపడానికి సరిపడా గన్నీ బ్యాగులు సరఫరా చేయలేకపోయారు. లారీల కొరత వల్ల రవాణా నిలిచిపోయి కొనుగోలు కేంద్రాలన్నీ గుట్టలుగా మారాయి. పంట అమ్మి వారాలు, నెలలు గడుస్తున్నా రైతు ధాన్యం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదు. చేతిలో పైసల్లేక తదుపరి పంటకు పెట్టుబడి పెట్టలేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతులు మానసిక వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని, దళారులు తక్కువ ధరలకే పంటను కొంటున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మిల్లర్లు, దళారులతో కుమ్మక్కై చేస్తున్న కృత్రిమ ఆలస్యమే అని స్పష్టమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి, యుద్ధప్రాతిపదికన ప్రతీ గింజా కొనుగోలు చేయాలి. తరుగు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలి. తడిసిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పించి 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం ' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొనుగోలు వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**కుల్కచర్ల,మే25(మీడియా టుడే)**

వడ్లకొనుగోలు వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు.సోమవారం నాడు రైతు గోస బీజేపీ భరోసా బస్సు యాత్ర లో బాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకుడు బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు కలిసి సందర్శించారు .రైతులతో ముఖాముఖి మాట్లాడి వారికి ధాన్యం కొనుగోలులో ఎదురైన సమస్యలను, కష్టాలను అడిగి తెలుసుకోనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు, వడ్లకొనుగోలు వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తక్షణమే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఏలేటి మహేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.క్షేత్రస్థాయిలో ఇంకా 75 శాతానికి పైగా వరి ధాన్యం కొనుగోళ్లు జరగకుండా కల్లాల్లోనే మురిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే వారం రోజుల్లో వర్షాలు పడితే.తడిసిన ధాన్యాన్ని కొనే నాథుడే ఉండడని, అన్నదాతలు దళారులను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తోందని ధ్వజమెత్తారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల్లో హమాలీ ఖర్చులు, గన్నీ బ్యాగుల డబ్బులు రైతుల నుంచే వసూలు చేస్తున్నారని.. ఒక్కో బస్తాకు ఏకంగా 4 కిలోల అదనపు తరుగు తీస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలో రైతు పండించిన చివరి గింజ కొనుగోలు చేసే వరకు బీజేపీ తరఫున 'రైతు గోస – బిజెపి భరోసా' యాత్రతో అండగా నిలబడతామని, ప్రభుత్వంపై పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, డీకే అరుణ, ఎమ్మెల్యే లు మహేశ్వర్ రెడ్డి, వెంకట రమణరెడ్డి, ఎమ్మెల్సీ లు అంజిరెడ్డి, రాకేష్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# జనగణలో పాల్గొంటున్న సిబ్బందే బాధ్యత వహించాలని అని అనడం సరికాదు

**జనగణలో పాల్గొంటున్న సిబ్బందిని బాధ్యులను చేయవద్దు**

**పిఆర్టియు టీఎస్ హవేలీ ఘనపూర్ మండల శాఖ**




**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**

ఈనెల 11వ తేదీన దేశవ్యాప్తంగా. ప్రారంభమైన జనగణన 2027 మొదటి దశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సెన్సెస్ అధికారులు. జనగణలో లో కొత్త విధివిధానాల రూపొందించడంలో జనగణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు చాలా ఇబ్బందిగా మారిందని మరియు మొదటి దశ జనగణన ముగింపు దశలో ఉన్న సందర్భముగా కొత్త విధి విధానాలు పొందుపరచడంలో జనగణనకు చాలా ఆటంకాలు ఎదురవుతున్నాయని , ముఖ్యంగా మొదటి దశలో కొనసాగుతున్న జనగణన ఏ చిన్న తప్పు అయినా జనగణలో పాల్గొన్న సిబ్బందిదే బాధ్యత వహించాలని సెన్సెస్ అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ,.విధి విధానాలు జనగణన ప్రారంభ దశలో సిబ్బందికి తెలియజేస్తే బాగుండేదని చివరి దశలో ఇలాంటి కొత్త విధానాల వల్ల. చివరికి ఏ చిన్న తప్పు జరిగినా సిబ్బంది బాధ్యత వహించాలని చెప్పడం సరికాదని , ఈ విషయాన్ని గౌరవ రాష్ట్ర సెన్సెస్ అధికారులకు గౌరవ జిల్లా కలెక్టర్ మెదక్ ద్వారా తెలియచేయాలని. ్రా=ఖ యూ ఘనపూర్ శాఖ పక్షాన.స్థానిక హవేలీ ఘనపూర్ మండల సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ సింధూరేఖా కి సోమవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది.హవేలీ ఘనపూర్ మండల చార్జ్ ఆఫీసర్ గారికి వినతి పత్రం సమర్పించిన వారిలో ్రా=ఖూ హవేలీ ఘనపూర్ మండల శాఖ అధ్యక్షులు ఆర్.సుభాష్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాధ్యులు ఎల్. మల్లారెడ్డి జిల్లా బాధ్యులు సంగమేశ్వర్ లు ఉన్నారు

# పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం రక్షణ కవచం

**పోష్ చట్టంపై అందరికీ తప్పనిసరిగా అవగాహన కల్పించాలి**

**మహిళలను వేధిస్తే కఠిన చర్యలు - మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే25( మీడియా టుడే)**

పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం ఒక రక్షణ కవచంలా ఉంటుందని, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం--2013పై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, మహిళలను వేధిస్తే చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో భాగంగా మహిళల భద్రత - రక్షణ కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళలు గౌరవంగా, భయభ్రాంతులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని అన్నారు. పోష్ చట్టం మహిళా ఉద్యోగులకు రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో 10 మందికి పైగా ఉద్యోగులు ఉంటే అంతర్గత ఫిర్యాదుల కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వేధింపులకు గురైన మహిళలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా, బాధ్యులపై నిర్దేశిత గడువులోపు చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు. పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా యంత్రాగం కట్టుబడి ఉందని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. షీ–టీమ్స్, భరోసా కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ, జిల్లాలో మే 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఘనంగా మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోష్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు .బాల్య వివాహం బతుకు ఆగంఅనే నినాదంతో బాల్యవివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పోష్ చట్టం, న్యూట్రిషన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి ఆవిష్కరించారు .అంతకముందు చట్టబద్ధమైన దత్తతను ప్రోత్సహించడం కొరకు, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెంచుట కొరకు దత్తత సహాయక కేంద్రంను ప్రారంభించి, మహిళా భద్రత పై సంతకాల సేకరణను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే25( మీడియా టుడే ):** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన నాగేష్ తాను కొనుగోలు చేసిన భూమిని భూ భారతి ఆన్ లైన్ చేసి పాస్ పుస్తకాలలో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ యు మండలం మహాగాం గ్రామానికి చెందిన కొడప హిరామన్ తాను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుడిగా పని చేస్తుండగా విధుల నుండి తొలగించినందున తిరిగి ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ యు మండలం కోహినూరు గ్రామానికి చెందిన మండాడి రంభ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన రాజయ్య తాను తెలంగాణ ఉద్యమంలో పనిచేసినందున తనకు ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సునార్ కార్ లింగయ్య తన భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం బోరిగం గ్రామానికి చెందిన సాహస్తి తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని బ్రాహ్మణవాడకు చెందిన విజయ్ కుమార్ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, మే 26, 2026

# అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు మంచిది కాదు

**ధాన్యం కొనుగోళ్ళను వెంటనే చేపట్టాలి - హమాలీలు, లారీల కొరత నివారించాలి**

**జిన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :**
రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. వర్షాకాలం ఆరంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుందని. అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని.. వెంటనే కొనుగోళ్ళు ప్రారంభించాలని పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిన్నారం, సోలక్పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల అంశంలో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే కు వివరించారు. కష్టనష్టాలను ఎదుర్కొని ధాన్యం పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వస్తే.. అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత 15 రోజులుగా కొనుగోలు చేయకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు కన్నీటి పర్యంతమయ్యారు. వర్షాలు ఎప్పుడు వస్తాయన్న భయాందోళనతో ప్రతిరోజు ధాన్యాన్ని కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల పాటు రాష్ట్రంలోని రైతాంగానికి స్వర్ణయుగం నడిచిందని అన్నారు. రైతుకి రైతుబంధు, రైతు భీమా, సాగునీరు, పండించిన ప్రతి పంటకు మద్దతు ధర, సకాలంలో కొనుగోళ్లు చేయడంతో పాటు వెంటనే డబ్బులు సైతం డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో వ్యవసాయం అంతంత మాత్రమే ఉందని.. పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరో వారం రోజుల్లో రుతుపవనాలు ప్రారంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికిని.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు అలాగే ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. రవాణా, హమాలీలు, గన్ని బ్యాగుల కొరత పేరుతో రైతులను ఇబ్బందులకు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రోజు నుండే ధాన్య కొనుగోలు చేపట్టాలని జిల్లా పౌరసరఫల శాఖ అధికారికి ఫోన్ లో సూచించారు. రాబోయే రెండు రోజుల్లో నియోజకవర్గంలో రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయడంతోపాటు.. ఇందుకు సంబంధించిన డబ్బులు సైతం డిపాజిట్ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ద్వారా ఐదుగురికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది - అర్హులకు పారదర్శకంగా కారుణ్య నియామకాలు**

**ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా మే25( మీడియా టుడే)**
ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన ఐదుగురికి ములుగు జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ నియామకాలతో సంబంధిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.ఏ. వెంకటలక్ష్మిని వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, పి.భానును ములుగు మండల పరిషత్



కార్యాలయంలో, డి.హరీష్‌ను ఏటూరు నాగారం మండల పరిషత్ కార్యాలయంలో, పి.వంశీకృష్ణను వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో పి. సునీతను తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**
జిల్లాలో మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిఘా , నియంత్రణపై సమీక్ష సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశించారు.జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలు ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



మాట్లాడుతూ..గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు ప్రజల సహకారంతో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి కలిగే నష్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, మత్తు పదార్థాల నియంత్రణ అధికారి చంద్రకళ,డిఎస్పీలు ,పోలీసు, ఎక్సైజ్,విద్య,రవాణా ,వైద్య ,ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా లో ఘనంగా నిర్వహించలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు.
పతాకావిష్కరణ, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజాప్రతినిధుల సందేశాలు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించేల కార్యక్రమాలను రూపొందించాలన్నారు. స్టేజీ,మైక్ , సౌండ్,త్రాగునీరు,విద్యుత్,పార్కింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు.,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులను కోరారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు.అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ..ట్రాఫిక్, రవాణా ,పార్కింగ్ బందోబస్తు కు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా ,డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివనగర్, రాళ్లకత్వ, రాళ్లకత్వ తండా, సోలక్పల్లి, అండూర్, ఇమామ్ నగర్, ఊట్ల, దాదిగూడెం, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, నల్తూరు, కొర్లకుంట వార్డుల్లో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నూతనంగా ఏర్పడిన జిన్నారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# గీతం కె.ఎస్.పి.పి.ని సత్కరించిన తెలంగాణ పోలీసు అకాడమీ

**కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తరపున జ్ఞాపికను స్వీకరించిన రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :**



వృత్తిపరమైన శిక్షణ, ప్రజా సేవ రంగాలలో 40 ఏళ్ల ఘనమైన సేవను పూర్తిచేసుకున్న సందర్భంగా, రాజా బహదూర్ వెంకట రామరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీ (ఆర్బీవీఆర్ఆర్ టీజీపీఏ) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.)ని ఒక స్మారక చిహ్నంతో సత్కరించింది. హైదరాబాదులోని తెలంగాణ పోలీసు అకాడమీ ప్రాంగణంలో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో, తెలంగాణ గౌరవ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఈ స్మారక చిహ్నాన్ని గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, పూర్వ సంచాలకుడు పి.ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అకాడమీ తాము కొనసాగిస్తున్న విద్యాపరమైన సహకారాలు, సంస్థాగత భాగస్వామ్యాలను గుర్తించి, యునిసెఫ్, ఐఐటీ హైదరాబాదు, జేఎన్టీయూ హైదరాబాదు, తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ వంటి పలు ప్రముఖ సంస్థలను కూడా సత్కరించింది. సుపరిపాలన, విధాన విద్య, పరిశోధన, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాలను ప్రోత్సహించడంలో విద్యా సంస్థలకు, ప్రజా సేవా సంస్థలకు మధ్య పెరుగుతున్న సమన్వయాన్ని ఈ కార్యక్రమం ప్రత్యేకంగా చాటి చెప్పింది. సమాజ, సంస్థాగత పురోగతికి దోహదపడే అర్థవంతమైన సహకారాలను పెంపొందించడంలో కె.ఎస్.పి.పి.కి ఉన్న నిబద్ధతను ఈ సన్మానం మరింత బలోపేతం చేసింది.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ భోర్గడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా మే25( మీడియా టుడే )**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భోర్గడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలు జరిగే ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, కూర్చునే ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సిబ్బంది, అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి.ఎస్.పి కిశోర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా అన్లోడింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**



అత్యంత వేగంగా ధాన్యం అన్లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం శివంపేట మండలం దొంతి గ్రామంలోని కామాక్షి బాయిల్డ్ రైస్ మిల్లు ను సివిల్ సప్లై అధికారులతో కలిసి అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .. అత్యంత వేగంగా అన్లోడింగ్ ప్రక్రియ జరపాలన్నారు. హమాలీ, రవాణాను సమకూర్చుకొని వేగంగా జరపాలన్నారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, జగదీష్ తదితరులు ఉన్నారు.

# బండారుపల్లిలో ముమ్మరంగా సాగుతున్న 'భువన్' ఇంటి స్థలాల సర్వే




**ములుగు మున్సిపాలిటీ (బండారుపల్లి) మే25 మీడియా టుడే)**
ములుగు జిల్లాలోని బండారుపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల డిజిటల్ సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ భువన్ (భువన్ ) సర్వేలో భాగంగా గ్రామ పరిధిలోని ప్రతి ఇల్లు మరియు ఖాళీ ఇంటి స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో కొలతలు:**
ఈ సర్వేలో భాగంగా బిల్ కలెక్టర్ రవి ఆపరేటర్ వి.ప్రణయ్ లు సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటి సరిహద్దులను, స్థలాల కొలతలను టేపుల ద్వారా కొలుస్తూ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భువన్ యాప్ ద్వారా ఈ వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో భద్రపరుస్తున్నారు.

**సర్వే ప్రయోజనాలు:**

**పారదర్శకత:**
డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూ వివాదాలకు తావుండదు.హక్కుల భద్రత: ప్రతి లబ్ధిదారునికి వారి ఆస్తిపై స్పష్టమైన హక్కులు లభిస్తాయి.ప్రభుత్వ పథకాలు: భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది.గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందకుండా, సర్వే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# మేడారం వనదేవతల చెంత బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రత్యేక పూజలు

**ములుగు జిల్లా (మేడారం)మే25( మీడియా టుడే)**
ములుగు జిల్లా ప్రజల సంక్షేమం, ప్రగతిని కాంక్షిస్తూ భారత రాష్ట్ర సమితి (బీ=ఆ) ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారం వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెల వద్ద ఆయన భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజా సంక్షేమం కోసం వనదేవతలకు ప్రార్థనదర్శనానంతరం కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:ప్రజా శ్రేయస్సు: ములుగు జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు.పాలకులకు సద్బుద్ధి: జిల్లాను పాలిస్తున్న ప్రస్తుత పాలకులకు ప్రజా సంక్షేమం పట్ల సరైన ఆలోచన, మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు.జిల్లా అభివృద్ధి: పాలకులు అభివృద్ధిని విస్మరించకుండా, ప్రజల సమస్యలను తీర్చేలా వారిలో మార్పు తీసుకు రావాలని సమ్మక్క-సారలమ్మలను ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బాధ్యతాయుత పాలన: రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా పాలన సజావుగా సాగాలంటే పాలకులకు సద్బుద్ధి, బాధ్యతాయుతమైన ఆలోచన ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఘనంగా వేదాశీర్వచనంఅమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అర్చకులు లక్ష్మణ్ బాబు గారు గారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికారు.తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలుఅందరినీ కలుపుకొని పోయే గుణమున్న లక్ష్మణ్ బాబు గారి పిలుపుతో ఈ కార్యక్రమంలో జిల్లా, స్థానిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రముఖులలో:తాటి కృష్ణకునూరు అశోక్ గౌడ్ (ఏటురునాగారం గ్రాజూ చైర్మన్)దిడ్డి మోహన్ రావు (కాటాపురం సర్పంచ్) యదిరెడ్డి, తాడూరి రఘు, చిట్టిమల్ల సమ్మయ్యమైపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, యలవర్తి శ్రీనివాసరావుమువ్వా భాను, మానుకొండ నవీన్‌ఠాకూర్, సురేందర్ సింగ్, మహేష్‌వీరితో పాటు పెద్ద సంఖ్యలో జిల్లా మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించి పుణీతులై నీరాజనాలు అర్పిస్తున్న భక్తజనం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 25**
జిల్లాలోని మహాదేవపూర్ మండలంకాళేశ్వరంలో జరుగు తున్న సరస్వతి అంత్య పుష్కరాలలో భాగంగా సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పుష్కర స్నానమాచరిస్తూ "కాళేశ్వర నివాసోవా, కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం"అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి అంత్య పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. 5వ రోజు త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పుణీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 5వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.లి5వ రోజుపుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది.ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్నిపెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులుఈసాంప్రాదాయాలను కొనసాగించే వారు.పుష్కర నది తీరంలో దానం చేయాలని పురణాలు వివరించాయి. సోమవారం శివునికి ఇష్టమైన రోజు కావడంతో పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి 5వరోజు నసోమవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పుష్కర స్నానం ఆచరించేందుకు భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం కోసం వెయ్యి గజాల స్థలం.. భవన నిర్మాణం

**అర్హులైన సెంట్రింగ్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు**

**ప్రతి కార్మికుడికి గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించేలా చర్యలు**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగానికి కీలకంగా మారిన సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో నియోజకవర్గస్థాయి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనులు చేయాలని కోరారు. సంఘం సభ్యుల కోరిక మేరకు.. అతి త్వరలో వెయ్యి గజాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. కార్మిక శాఖ అధికారులతో చర్చించి ప్రతి కార్మికుడికి ఆరోగ్య భద్రతను అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి సెంట్రింగ్ కార్మికుడికి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు.. లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, రాజు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు యాదగిరి, అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్‌కు వినిపించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరుగుతోందని ఎస్పీ తెలిపారు.



# ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి జాతర, కళ్యాణోత్సవం

## పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**
మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మడేలేశ్వర స్వామి జాతర కళ్యాణోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. రజక సంఘం సభ్యులు నిర్వహించిన జాతర వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి.ఈ కార్యక్రమంలో మెదక్ జెడ్పి మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, నాయకులు శ్రీకాంత్ సాగర్, మద్దూరి శ్రీనివాస్, పాపయ్యగారి నర్సింలు, దొమ్మాట శ్రావణ్ గౌడ్, ఏల్లగారి రాజు, వేల్మాల మహేష్, బోడ శ్రీకాంత్ బబ్లు, వగ్గు రఘుపతి సాగర్, ప్రశాంత్, రేవంత్, రజక సంఘం నాయకులు నాగరాజు, లింగం, సీతారాములు, నరసింహులు రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ సందర్శకులతో వెల్లువెత్తుతుంది



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి /కాళేశ్వరం మీడియా టుడే మే 25**
సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటవస్తులు, వినోద కార్యక్రమాలు విశేషంగా ఆకర్షణీయంగా మారాయి.పుష్కరాలకు విచ్చేస్తున్న కుటుంబాలతో పాటు వచ్చిన చిన్నారులు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఆట వస్తువులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతున్నారు. ఈ వినోద కార్యక్రమాలు పిల్లలకు ఆనందాన్ని పంచడమే కాకుండా, పుష్కరాల సందడిని మరింత ఆహ్లాదకరంగా మారు మారుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిన్నారుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు వినోదాన్ని కూడాఅందించేందుకు ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# మిర్యాలగూడ పట్టణంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 25 (మీడియా టుడే):**
తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డు లలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. పట్టణంలోని మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని చ్చింది. రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే మన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నుంచి మహిళల, పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలి లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. అంతేకాదు సహకారక సంఘాలలో పనిచేసే మహిళలకు వడ్డీ లేని రుణాలను 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుందని అన్నారు. అర్హులైన ప్రతి మహిళకూ ఈ సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యుడిగా నేను, మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభినందన సభలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా అభినందన సభలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్.



ఖమ్మం సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ భాద్యతలు తీసుకున్న సందర్బంగా నిర్వహించిన అభినందన సభ కి భారీ ర్యాలీ తో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యక్రమానకి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వైరా శాసనసభ్యులు రాందాస్ , సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి , రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు , నాయుడు సత్యనారాయణ , డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఖమ్మం సిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తో కలిసి పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ మరియు మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన TGSGDCFL చైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 25)**

తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య (TGSGDCFL) చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ,రైతు సంక్షేమ,పశుసంవర్ధక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సరిత తిరుపతయ్య గారు గద్వాల (నడిగడ్డ) నియోజకవర్గ పరిధిలోని పలు కీలక ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను మరియు పెండింగ్ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.నడిగడ్డ ప్రాంత ప్రగతికి,నియోజకవర్గ అభ్యున్నతికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.శ్రీమతి సరిత తిరుపతయ్య విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. గద్వాల నియోజకవర్గ సమగ్ర వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన సమాఖ్య ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెంపకందారుల సంక్షేమానికి సరికొత్త పథకాలతో ముందుకు సాగాలని నిరంతరం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

## సమతుల్యమైన పోషక విలువలుగల ఆహారం అందించి బాల్యాన్ని బలోపేతం చేయడం అంగన్వాడి కేంద్రాల ప్రధాన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మీడియా టుడే మే 25**

ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు సమతుల్యమైన, పోషక విలువలు గల ఆహారం అందించి బాల్యాన్ని బలోపేతం చేయడం అంగన్వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో తొలి రోజు సోమవారం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "సే నో టు జంక్ ఫుడ్"అనే నినాదంతో ప్రత్యేక ఫుడ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు.స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, ఇతర పోషకాహార పదార్థాలతో తయారు చేసిన పిండి వంటలను ప్రదర్శిస్తూ వాటి పోషక విలువలను వివరించారు.ఈ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి వివిధ వంటకాల తయారీ విధానం,వాటి పోషక ప్రయోజనాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉన్నతి -- తెలంగాణ ప్రగతి అనే నినాదంతో నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు మహిళా వారోత్సవాలునిర్వహిస్తున్నామని తెలిపారు.పిల్లలకు నాణ్యమైన, సమతుల్య ఆహారంఅందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బయట మార్కెట్లో లభించే జంక్ ఫుడ్‌ను చిన్నపిల్లలకు ఇవ్వకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న తాజా కూరగాయలు, ఆకుకూరలు, ధాన్యాలు వంటి పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు ఈ దిశగా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళలు, చిన్నపిల్లల కోసం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలు, టీచర్లు, పిల్లల తల్లిదండ్రుల కోసం వంటల పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి మల్లీశ్వరి,అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి కి మెమోరాండం ఇచ్చిన టిఎస్,ఎం ఆర్పి ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళితరత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. చింతకాని మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బందు ప్రకటించడం జరిగింది చింతకాని మండలలో 26గ్రామపంచాయతీలో గ్రామాల వారికి దళిత బంధు స్కీము కొంతమందికి సగం ఇచ్చి సగం ఇవ్వలేదు వెంటనే మంజూరు చేయాలని. చింతకాని మండలంలో సమాధుల జాగా లేని గ్రామాలలో వెంటనే సమాధుల జాగా కేటాయించాలని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింల సబ్ ప్లాన్ నిధులు వెంటనే మంజూరు చేయాలని. ఇందిరమ్మ ఇల్లు నిజంగా లేని నిరుపేదలకు మందు దాబాలో వెంటనే మంజూరు చేయాలని. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ దళిత బంధు సగం రాని వారికి వెంటనే మంజూరు చేయాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జి జగజీవన్ రావ్ మాదిగ టేకుమట్ల జీవరత్నం మాదిగ గుత్తికొండ రామకృష్ణ నిరంజన్ శేషు తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది

## కబ్జా అవుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతున్న వ్యక్తి పై దౌర్జన్యమా

- -8వ డివిజన్, గోపాలపురం, ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం జిల్లా
- -8వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ ను పరివమర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- -విరిగిన కాలు గురించి అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం.
- -ఇన్ని రోజులు గడుస్తున్న సంబంధిత పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ ఏం చేస్తున్నారని మండిపాటు.
- -క్షేత్రస్థాయిలో పరిశీలించి కబ్జాకోరులకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ మరియు రెవిన్యూ శాఖకు ఆదేశం.



**మీడియా టుడే ఖమ్మం ప్రతి నిధి :**

ప్రభుత్వ భూములను కాపాడుతున్న తాజా మాజీ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ పై ఇటీవలే దాడి జరిగిన విషయము విదితమే. విషయము తెలుసుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సైదులు నాయక్ ను పరివమర్శించారు. గాయం అయిన కాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సైదులు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలమును కాపాడుతున్న సైదులు పై దౌర్జన్యం చేయటం దారుణమని అన్నారు.గతంలోనే లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల స్థలము అక్రమణ చేస్తున్న వ్యక్తులుకు అడ్డుకున్న సైదులు మీద దౌర్జన్యం చేసి గాయాలు పాలు చేయడం అమానుషమని పేర్కొన్నారు. ఈ సంఘర్షణ ఇన్ని రోజులు గడుస్తున్నా సంబంధిత పోలీస్ శాఖ మరియు రెవిన్యూ శాఖ అధికారులుఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఈ సంఘటన సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూములను ఆక్రమణ చేస్తున్న వ్యక్తులు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వళ్ల దుర్గాప్రసాద్ , డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములు సర్వే 12 , 15 పై అక్రమ అమ్మకాలు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ కార్యాలయం ప్రజావాణి లో ఫిర్యాదు



నాగలిగిద్ద మండలం ఔదత్పూరు గ్రామంలో అసైన్డ్ భూములను సెల్ డీడ్ చేసి అక్రమంగా దళారులతో కలిసి అమ్మకపు రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటూ వారిని సస్పెండ్ చేయాలని అబ్దుల్ రహీం సోమవారం నాడు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు సర్వే నెంబర్ 12 15లో సబ్ రిజిస్టర్, తాసిల్దార్లతో తో కొందరు కుమ్మక్కై ప్రభుత్వ సీలింగ్ భూములను సెల్ డీడ్ అమ్మకాలు చేయడంపై ఇప్పటికి పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు శూన్యమని అందుకోసం వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమాలకు పాల్పడిన అప్పటి తాసిల్దారులపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో వారం రోజుల్లో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రియుడి మోజులో భర్తను చంపించిన భార్య

### పోలీసుల విచారణలో బయటపడ్డ అసలు కథ



**నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్**

పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాపూర్ గ్రామంలో చోటుచేసుకున్న సంచలన హత్య కేసును పోలీసులు చేధించారు. అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా మారాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.పోలీసుల వివరాల ప్రకారం.. గంగాపూర్ గ్రామానికి చెందిన శంబనోల్లా ముత్యం రెడ్డి (35) బోర్ మోటార్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య కల్పనకు మానూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గైని పండరితో పరిచయం ఏర్పడి, అది అక్రమ సంబంధంగా మారింది. గత నాలుగేళ్ల క్రితం మైత్రి ఆసుపత్రిలో పనిచేసే సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడగా, ఇటీవల కాలంలో ఫోన్‌లో తరచూ మాట్లాడుకుంటూ మరింత దగ్గరయ్యారు.ఈ విషయం ముత్యం రెడ్డికి తెలిసి పలుమార్లు భార్యకు నచ్చజెప్పినప్పటికీ, ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో పంచాయతీ నిర్వహించినప్పటికీ, కల్పన తన ప్రియుడితో సంబంధాన్ని కొనసాగించినట్లు వెల్లడించారు. దీంతో భర్త తమ అక్రమ సంబంధానికి అడ్డుగా మారాడని భావించిన కల్పన, ప్రియుడు పండరితో కలిసి హత్యకు పథకం రచించింది.ఈ నెల 16న ముత్యం రెడ్డి నారాయణఖేడ్‌కు వస్తున్నాడని కల్పన ఫోన్ ద్వారా పండరికి సమాచారం ఇచ్చింది. అనంతరం పండరి "పొలంలో బోర్ మోటార్ స్టార్టర్ మరమ్మత్తు పని ఉంది" అంటూ ముత్యం రెడ్డిని నమ్మించి తన బైక్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ముందుగానే అతని అన్న గైని విట్టల్ తాడుతో సిద్ధంగా ఉన్నాడు.మధ్యాహ్న సమయంలో ఇద్దరూ కలిసి ముత్యం రెడ్డి మెడకు తాడు బిగించి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ముందుగానే జేసీబీతో తవ్విన గుంతలో మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు నిందితులు విచా రణలో ఒప్పుకున్నారని తెలిపారు.ముత్యం రెడ్డి కనిపించడం లేదని ఈ నెల 18న అతని భార్య కల్పన పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో కల్పన ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో లోతుగా విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.ఈ కేసులో గైని పండరి, గైని విట్టల్, కల్పనలను అరెస్ట్ చేసిన పోలీసులు సోమవారం నారాయణఖేడ్ కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రాశుల శ్రీశైలం తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో అమృతవనం, హరిత ద్వారం ఫారెస్ట్ పార్కులను ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ



**బొంతపల్లి / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 25 :**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన "అమృతవనం ఎకో ఫారెస్ట్ పార్క్" మరియు మంబాపూర్ గ్రామంలోని "హరిత ద్వారం ఫారెస్ట్ పార్క్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై పార్కులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రివర్యులతో కలిసి ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 120 పిర్యాదులు స్వీకరించారు.అందులో భూ భారతి 38, పెన్షన్ 19, ఇందిరమ్మ ఇండ్లు కోసం 17, ఇతర 46 మొత్తం 120 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి శాశ్వతంగా దరఖాస్తులను పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారులకు 13 కౌంటర్లు ఏర్పాటు చేసి శాఖల వారిగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల అరెస్ట్



**జగిత్యాల మీడియా టుడే– మే 25**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తున్న అమ్ముతున్న వారిని జగిత్యాల రూరల్ పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు

చాలగల్ గ్రామం లో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల ను పోలీసులు అరెస్ట్ చేశారు..వెవర్లోకి వెళితేచలగల్ గ్రామం లో అనుమానస్పదం గా తిరుగుతున్న టి ఆర్ నగర్ కు చెందిన తాటిపాముల వంశీ గంజాయికి బానిస కావడం వలన గంజాయి అమ్మడంకూడా ప్రారంభించాడు.. గత 2025 లో ఒడిశా లోని కలిమెల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది..మళ్ళీ ఈ మధ్య ఒడిశా నుండి 1.6 కిలోల గంజాయి కొనుగోలు చేసి. రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన మొండె అనిల్ కు అమ్ముతూ పట్టుబడ్డాడు..ఇద్దరి నీ పోలీస్ లు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు..మూడవ నిందితుడు శంకులపల్లి గ్రామానికి చెందిన దేవ కోట కుషాల్ ను తిప్పన్నపేట సమీపంలోని రాజీవ్ చౌక్ వద్ద రూరల్ పోలీసులు అరెస్టు చేశారు..అతని వద్ద నుండి 1675 గ్రాముల గంజాయి. 2మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు..తాటిపాముల వంశీ పై 2025 లో ఒడిశా లోని కలిమేల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.. అనిల్ పై 2025 లో ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో, 2026లో సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది.వీరిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ ఎస్సై ఉమాసాగర్, సిబ్బంది మోహన్, రమేష్, కిరణ్, శ్రీనివాస్, సురేష్, అఫ్రోజ్ లను జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి అభినందించారు..

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఖానాపురం ఎస్సై జి. రామ్మోహన్**

**సూచనల మేరకు అవగాహన కార్యక్రమం**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 25,మీడియా టుడే.**
ఖానాపురం మండల కేంద్రంలో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఖానాపురం ఎస్సై జి. రామ్మోహన్ సూచించారు. ఈ మేరకు గ్రామ ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసే సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే గ్రామ ప్రజలు పరస్పరం సహకరించుకొని తమ ప్రాంత భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ, రాత్రి పహారా వంటి చర్యల ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని పోలీసు శాఖ సూచనలను స్వాగతించారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి**

**ప్రాజెక్టు అధికారి మంద మకరంద్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25**
ప్రజావాణికార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం డొంగర్ గావ్ గ్రామానికి చెందిన ఆడే ఆశ తనకి కుట్టు మిషన్ లోన్ మంజూరు కల్పించామని, ఆదిలాబాద్ మండలం పల్లి -బి గ్రామానికి చెందిన ఆత్రం గంగాధరి బాయి తన వ్యవసాయ క్షేత్రానికి బోర్ బావి మంజూరు కల్పించామని అర్జీ కోరారు. వాంకిడి మండలం సోనాపూర్ గ్రామానికి చెందిన పంద్రం సురేష్ తమ గ్రామానికి రోడ్డు మరియు అంగన్వాడి భవనం మంజూరు కల్పించామని అర్జీ కోరారు, ఇచ్చోడా మండలం దుపర్ పేట్ గ్రామానికి చెందిన గంగామణి తనకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించమని అర్జీ . బజార్హత్నూర్ మండలం భూతై గ్రామానికి చెందిన కలబాయ్ తనకి ట్రాక్టర్ మంజూరు కొరకు అర్జీ కల్పించామని దరఖాస్తు పెట్టారు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిలుకేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి జల్లి మోహన్ భారీ విరాళం

**- టీఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా మరోసారి ఉదారత చాటిన జల్లి మోహన్**

**ఆలయ పునర్నిర్మాణానికి రూ.21 లక్షల ప్రకటింపు**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమం**



**ఉప్పల్, మే 25 (మీడియా టుడే ప్రతినిధి):**
చిలుకానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ హరి హార క్షేత్రం చిలుకేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జల్లి మోహన్ రూ.21 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్ఫూర్తితో ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిలుకానగర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటూ వస్తున్న జల్లి మోహన్ ఇప్పటికే ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో చేపట్టారు. పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటు, మైసమ్మ ఆలయం ముందు కమాన్ ఆర్చ్ నిర్మాణం, చిలుకానగర్ బొడ్రాయి అధ్యక్షునిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు స్థానిక ప్రజల ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా జల్లి మోహన్ మాట్లాడుతూ, "మన ఊరి దేవాలయ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత. చిలుకానగర్ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండి పనిచేస్తాను" అని పేర్కొన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జల్లి మోహన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ విరాళ ప్రకటనతో స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జల్లి మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేటు స్కూల్స్ వసూలు చేస్తున్న ఫీజుల దోపిడిని నియంత్రించే చర్యలు చేపట్టాలి

**జిల్లాలో మౌలిక సదుపాయాలు లేని ప్రైవేటు పాఠశాలల రికగ్నైజేషన్ పర్మిషన్ రద్దు చేయాలి**

**జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు - బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**జోగులంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 25)**
జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతి ప్రవేట్ స్కూల్లో ఫీజుల పట్టికను బహిరంగంగా నోటీసు బోర్డులో పెట్టాలిఅకాడమీక్ ఇయర్ ప్రారంభం కాకముందే ఊర్లలో కాన్వాసింగ్, బుక్కుల అమ్మకాలు, టైం బెల్ట్ ల అమ్మకాలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలనీ కురువ పల్లయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇండ్ల ఆకారంలో,లాడ్జిల్లా ఆకారంలో,కొట్టాల ఆకారంలో,రేకుల గుడిసె ల ఆకారంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలనీ అన్నారు జిల్లాలో చాలా కాలం నుండి సదుపాయాలు లేకుండా నాణ్యమైన విద్యను అందించకుండా వేలలలో లక్షలలో అధిక ఫీజులు వసూలు చేసుకుంటూ కేవలం విద్యను వ్యాపారం చేసుకుంటున్నా స్కూలకు పర్మిషన్ల రద్దు చేయాలనారు ఎక్కువ శాతం ప్రైవేటు స్కూల్స్ ఇండ్లలో లాడ్జ ఆకారంలో కొట్టాల ఆకారంలో స్కూల్స్ లను నడుపుతున్నారు, వాటితో సొమ్ము చేసుకుంటున్నారు. అందులో విద్యార్థులకు ఏ ఒక్క సౌకర్యం కూడా కల్పించడం లేదు పాఠశాలలలో ప్రేయర్ చేయించడానికి స్థలం కూడా లేదు ప్రహరీ గోడలు లేవు బాత్రూమ్స్ లేవు తరగతి గదులు లేవు,అట స్థలాలు లేవు అని అన్నారు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తక్కువ జీతాల కోసం ఎలిమెంటరీ ఎడ్యుకేషన్లో టెట్ బి.ఎడ్ లో టెట్ అర్హత కలిగిన వారిని నియమించకుండానాసిరకంతోచదువులు చెప్పిస్తున్నారు. జిల్లాలో అంతర్జా తీయ, జాతీయ లెవల్లో పేర్లు పెట్టి పేద తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షలలో ఫీజులు వసూలు చేయడానికి మాత్రమే స్కూల్ పేర్లను అందంగా చూపిస్తున్నారు. పేదల రక్తాన్ని జలగ లాగా పీల్చుకా తింటున్నారు. అదేవిధంగా అకాడమీ క్లియర్ ప్రారంభమైంది అంటే చాలు బుక్స్ పేరుతో దోపిడీ టైం బెల్టు డ్రెస్ పేర్లతో దోపిడీ బస్సుల పేర్లతో దోపిడి దోపిడి మీద దోపిడీ చేస్తున్న ప్రైవేటు స్కూల్ యొక్క ఆగడాలను కచ్చితంగా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రవేటు పాఠశాలలో 25% బడుగు బలహీన వర్గాలకు సీట్లు కేటాయించాలి దాన్ని తుంగలో తొక్కుతున్నారు ఆ చట్టం ప్రకారం నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలి కానీ అంతకు మించి వేలలో లక్షలలో వసూలు చేస్తున్నారు. చర్యలు తీసుకోలేని పక్షంలో బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము రంగస్వామి నరసింహ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి అరుదైన గౌరవం

**- "బెస్ట్ ఎన్‌జీఓ ఆఫ్ ది ఇయర్ -- 2026" పురస్కారం అందుకున్న కమిటీ ప్రతినిధుల్ను**

**ప్రజాసేవకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వ సత్కారం**



**ఉప్పల్, మే 25 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ సమాజంలో సమాచార హక్కు చట్టం--2005 అమలు, పౌర హక్కుల పరిరక్షణ, పారదర్శకత కోసం నిరంతరం కృషి చేస్తున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక "బెస్ట్ ఎన్‌జీఓ ఆఫ్ ది ఇయర్- 2026" అవార్డును కమిటీ ప్రతినిధులు రవీంద్ర భారతి వేదికగా ఘనంగా స్వీకరించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతితో పాటు కమిటీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అవార్డు ప్రదానం అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మార్మోగింది. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, ఈ అవార్డు సమాజంలో కమిటీ తీసుకొస్తున్న మార్పుకు, నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజాసేవలో భాగస్వాములవుతున్న ప్రతి సభ్యుడి అలుపెరగని కృషి వల్లే ఈ గౌరవం దక్కిందన్నారు. ఈ పురస్కారం భవిష్యత్తులో సంస్థ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య, బోగం విష్ణు, ముచ్చర్ల మల్లేష్, మూల జితేందర్ రెడ్డి, గుడ్డేటి ప్రవీణ్, దీపక్ కులకర్ణి, శ్రవణ్, రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు**



ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు 25, పెన్షన్లకు 51, ఇతర శాఖలకు సంబంధించినవి 37 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేకపోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, పై స్థాయి కార్యాలయంలో ఏ అధికారికి, ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర కాదు.. బీజేపీ నాయకుల ఉనికి గోస యాత్ర

**రైతు పేరుతో రాజకీయాలు మానాలి -- ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి**

**రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ - చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం -- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి మీడియాటుడే మే 25 :-**
బీజేపీ నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి బస్సు యాత్రలు నిర్వహిస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రైతుల పట్ల వారికి నిజమైన చిత్తశుద్ధి లేదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. కుల్కచర్ల మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డుకు వచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎమ్మెల్యే, రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తోందని తెలిపారు. రైతులపై నిజమైన శ్రద్ధ ఉంటే కేంద్ర ప్రభుత్వం విధించిన 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పరిమితిని తొలగించి, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రధాని ద్వారా హామీ ఇప్పించాలని బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి రూ.847 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. పరిగి ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ.587 కోట్ల నిధులను మంత్రి మండలి మంజూరు చేసిందని గుర్తు చేశారు. దాదాపు 3,000 ఎకరాల భూసేకరణ చేపట్టి కృష్ణా నది, ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెరువులను నింపి రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ప్రతి ఎన్నికల సమయంలో ప్రాజెక్టుల పేరుతో హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే సాగునీటి కోసం పోరాటం చేసిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫీని ఏకకాలంలో అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి రైతు అనుకూల నిర్ణయాలు ఎక్కడ తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, మే 26, 2026

## శ్రీ అన్నపూర్ణాంబ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఖాళీ స్థలం లీజుకు బహిరంగ వేలం

**కార్యనిర్వహణాధికారి దేవస్థానం సుగుల వారి తోట ఖమ్మం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

శ్రీ అన్నపూర్ణాంబ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం సుగ్గల వారి తోట ఖమ్మం పట్టణంలో దేవస్థానం యొక్క హక్కు భక్తములో ఉన్న జహీర్ పుర నందు మరియు సుగ్గల వారి తోట యందు గల ఖాళీ స్థలములను రెండు సంవత్సరముల కాలమునకు అనగా (4 -6 2026 నుండి 36 2028) బుధవారం ఉదయం 10 గంటలకు కార్యాలయం నందు నిర్వహించు బహిరంగ వేలం నందు పాల్గొనగలరు ప్రతి పాటదారు 5000 రూపాయలు బీడీ లేదా నగదు రూపంలో డిపాజిట్ గా చెల్లించవలెను బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనార్హు మిగిలిన షరతులు వివరములు ఆలయమున ందు సంప్రదించి తెలుసుకోగలరు ఈ పాటను రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానం వారికి అధికారం కలదు అని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలు

**సమ్మర్ క్యాంప్‌లతో విద్యార్థుల్లో**

**సృజనాత్మకత పెరుగుతుంది : డీఎస్పీ వెంకటరెడ్డి**



**నారాయణఖేడ్, మే 25:** భావి భారత నిర్మాతలైన విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని మానసిక, శారీరక వికాసానికి దోహదపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి సూచించారు. సోమవారం జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రస్తుతం విద్యార్థులు సెల్‌ఫోన్ వ్యామోహంలో పడి ఆటపాటలు, సాంప్రదాయ కళలను మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా సమ్మర్ క్యాంప్‌లు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.గత 15 రోజులుగా విద్యార్థులు క్రీడలు, చిత్రకళ, యోగా, సంగీతం, బ్యూటీషియన్ తదితర అంశాల్లో శిక్షణ పొందారని పేర్కొన్నారు. క్యాంప్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుందని కొనియాడారు.ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు యాదగిరి, రాజశేఖర్, అశోక్ గౌడ్, చంద్రశేఖర్ ఆచార్య, డాక్టర్ రాజయ్య, గురునాథ్, ధన్‌సింగ్, లీపు ఆర్టిస్టు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన

**సామాన్యుడి నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం**

**ఇంధన ధరలు పెంచుతోంది : డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే25 ( మీడియా టుడే )**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై అదనపు భారం మోపడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఇంధన ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, సరుకు రవాణా ఖర్చులు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తూ సాధారణ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మడిగే లోపల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 25 :**

ఆర్మూర్ పట్టణం ఉదయం మామిడిపల్లి ఎక్స్ రోడ్డు దగ్గర గల ఒక మడిగే లోపల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం ఉన్నదని స్థానికుడు అయిన అజ్మత్ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించాగ, ఒక వ్యక్తి చనిపోయివున్నాడు, అతని వయస్సు అందాజ 40 నుండి 45 సంవత్సరాలు ఉండవచ్చు, మృతదేహం కొద్దిగా ఉబ్బి పోయి ఉన్నది, మృతదేహంపై ఎరుపు రంగు చొక్కా కలదు, అతని ఎత్తు సుమారుగా 5.6 కలడు తల వెంట్రుకలు నలుపు రంగులో కలవు గడ్డం తెలుపు రంగు లో కలదు. ఈ సంఘటనపై ఆర్మూర్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురి యందు భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ నంబర్ కు 87126 59858, ఎస్సై 87125 77701, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ 87126 59752 ను సంప్రదించగలరు.

## ప్రజావాణిలో 40 ఫిర్యాదులు స్వీకరించిన సిపి సాయి చైతన్య



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 25 :**

ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి. చట్ట ప్రకారం వాటిని వెంటనే పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సిపి సాయి చైతన్య స్వయంగా హాజరై బాధితుల నుండి 40 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్ కు విన్నవించుకోగా మొత్తం 40 ఫిర్యాదులు నమోదయ్యాయి ఈ సందర్భంగా పలువురు బాధితుల సమస్యలపై కమిషనర్ వెంటనే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సై లతో చరవాణిలో మాట్లాడి ఆయా కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. బాధితులకు న్యాయం జరిగేలా తగిన సూచనలు చేస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు పోలీసులు మరింత చేరువవడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని స్పష్టం చేశారు. బాధితులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పైరవీరులు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలియజేశారు.

## సమతుల పోషకాహారంతోనే ఆరోగ్యం

**చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా వినియోగించాలి**

**పిలుపునిచ్చిన అదనపు కలెక్టర్ నర్సింగరావు - ఘనంగా మహిళా వారోత్సవాలు ప్రారంభం**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 25)**

ప్రతి ఒక్కరూ సమతుల పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఆహారంలో చిరుధాన్యాలను ఎక్కువగా వినియోగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో సోమవారం న్యూట్రిషన్ గురించి ఐడిఓసి సమావేశపు మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు.అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలను, ఎక్కువ కొవ్వు, చక్కెర, ఉప్పు, నూనెలు ఉండే ఆహారాన్ని తగ్గించాలన్నారు. రోజు తగినంత నీరు తాగాలని,కృత్రిమ శీతల పానీయాలను తీసుకోవడం సరికాదని మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలన్నారు. శరీరానికి ఎండ తగిలితే అవసరమైనంత విటమిన్ డీ లభిస్తుందన్నారు. రోజుకు 8 గంటల నిద్ర అవసరమని, మొబైల్, టీవీలను చూడడం తగ్గించాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు యోగ, వ్యాయామం, క్రీడలు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ జలమండలి సమస్యలపై ప్రజావాణిలో చర్చ

**- రాఘవేంద్ర నగర్ మంచినీటి పైపులైన్ పనులకు రూ.20 లక్షల టెండర్ ఆలస్యం**

**- తక్షణ చర్యకు విజ్ఞప్తి**



**ఉప్పల్, మే 25 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం డివిజన్ పరిధిలో జలమండలి సంబంధిత సమస్యలపై ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులు చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నేతృత్వంలో రాఘవేంద్ర నగర్, భవాని నగర్ ప్రాంతాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.రాఘవేంద్ర నగర్‌లో మంచినీటి పైపులైన్ పనుల కోసం కార్పొరేటర్ ప్రత్యేక బడ్జెట్ కింద మంజూరైన రూ.20 లక్షల నిధులు ఇప్పటికీ టెండర్ దశలోనే నిలిచిపోయిన విషయాన్ని వారు ప్రస్తావించారు. వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో ప్రత్యేకంగా శాంక్షన్ తీసుకురావాలని కోరారు.అలాగే భవాని నగర్ వీధి నంబర్ 5లో మిగిలిన డ్రైనేజీ పైపులైన్ పనులు తక్షణమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పనులు ఆలస్యమవ్వడంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు కూడా నిలిచిపోయినట్లు వారు తెలిపారు.ఈ సమస్యలపై స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వేణుగోపాల్‌తో కలిసి త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సంఘం యాదగిరి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ మండలం వేముల లో పి.పి.సి సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.






**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మూసాపేట మండలంలోని వేముల గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ( పి.పి.సి) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, హైదరాబాద్ నుండి వచ్చిన పౌర సరఫరాల డైరెక్టర్ జి . వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పి.పి.సి సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం లో నింపి ఉన్న గన్నీ సంచులను మిల్లులకు ఎందుకు తరలించలేదని అధికారులను ప్రశ్నించారు. సరిపడా రవాణా వాహనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. దీని పై స్పందించిన కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్‌లకు అదనపు లారీలను వెంటనే ఏర్పాటు చేసి ధాన్యం సంచులను తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద కూడా ధాన్యం సంచుల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్ షీట్ వివరాలను ఓపిఎంఎస్ యాప్‌లో ఆలస్యం చేయకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసాపేట మండలంలో ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 420 మంది రైతుల నుంచి 2,617.2 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో సుమారు 3,000 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు.కార్యక్రమంలో ఎస్.పి డి. జానకి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ , మూసాపేట్ మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే25( మీడియా టుడే ):**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్త రావు లతో కలిసి మహిళా వారోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న గ్రామ సంఘాల భవనాలు, మండల సమాఖ్య భవనాలు, భవనాల భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం, అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లిదండ్రుల కోసం వంట పోటీలను నిర్వహించాలని తెలిపారు. 26వ తేదీన “బాల్య వివాహం-బ్రతుకు ఆగం” నినాదంతో బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 27వ తేదీన మహిళల భద్రత పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, మండల సమాఖ్యలో ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించాలని తెలిపారు. 29వ తేదీన రుణ మేళాలు నిర్వహించడం, స్వయం సహాయక సంఘాల జీవనోపాధి, యూనిట్ల రౌండింగ్ ప్రారంభించాలని తెలిపారు. 30వ తేదీ చివరి రోజున అమ్మ మాట - అంగన్వాడీ బాట నినాదంతో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ, విద్య ఆరంభ ధ్రువపత్రాల జారీ, కిశోర బాలికల కొరకు స్నేహ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా వారోత్సవాల విజయవంతంకి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, అంబలి పంపిణీ




**ఆసిఫాబాద్, మే25( మీడియా టుడే ):**
?ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో వేసవి తాపాన్ని తీర్చడానికి కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని త్రాగునీరు, అంబలి పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రారంభించి, స్థానిక ప్రజలకు మరియు బాటసారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూడల అశోక్, పొన్నాల నారాయణ, పడిగెల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డి ఫౌండేషన్ సేవలు నిరంతరం నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి

**కంటి శుక్లం ఆపరేషన్ల కోసం 35 మందిని హైదరాబాద్‌కు తరలింపు**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 25**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని ఆవుల రాజిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి, శుక్లం ఆపరేషన్లు అవసరమైన 35 మందిని సోమవారం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. వారందరికీ పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించి, కోలుకున్న అనంతరం తిరిగి స్వస్థలాలకు చేరుస్తామని రాజిరెడ్డి వెల్లడించారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే మా ఫౌండేషన్ ధ్యేయం. కంటి శిబిరంలో గుర్తించిన వారందరికీ ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తాం. అంతేకాకుండా అవసరమైన వారందరికీ త్వరలోనే ఉచిత కంటి అద్దాలు కూడా సరఫరా చేస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, ప్రతి పేదవాడి కళ్లలో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకుడు మైసయ్య తదితరులు పాల్గొని రోగులను హైదరాబాద్‌కు పంపించారు. ఫౌండేషన్ సేవలను లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

**సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**



**పరిగి మీడియా టుడే మే 25:**
పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఎన్‌టీఆర్ నగర్ కాలనీలో ఎం.డి. గౌస్ గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన గృహ వసతి కల్పించడంతో పాటు ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కల సాకారమైందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇందూరు ఆర్య సమాజంలో సప్తహిక సత్సంగం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 25 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజంలో సాప్తహిక సత్సంగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సత్సంగంలో మాచ నర్సయ్య దంపతులు, కొత్తపల్లి శ్రీనివాస్ దంపతులు యజ్ఞ యజమానులుగా ఆసీనులయ్యారు. యజ్ఞ బ్రహ్మగా సుదర్శనముని దంపతులు యోగ సిద్ధిరాములు నిర్వహించారు. సత్సంగంలో ఈశ్వర భజనలు కొత్తపల్లి శ్రీనివాస్, తుమ్మ ప్రసన్న, అంబిలిపురి విశ్వనాథ్ బృందం భజనల ద్వారా అందరిని అలరించారు. సత్యార్థ ప్రకాశాన్ని మాంకాల విజయ్ కుమార్ చదివి మంత్ర ముగ్దుల్ని చేశారు. పండిత ప్రణవ్ కుమార్ చక్కని భజన ఉపదేశం చేస్తూ పదవుల ఔన్నత్యం గురించి బాధ్యతతో నిర్వహిస్తే పదవులకే అందం వస్తుందని, అన్ని పదవులు కన్నా మనుష్య జన్మ పదవి గొప్పదని తమ ఉపదేశాల ద్వారా ఎన్నో చక్కని విషయాలు చెప్పి సభను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరు ఆర్య సమాజం కార్యదర్శి తిరుమల శ్రీనివాస్ ఆర్య, ఉప ప్రధాన్ ఎంపీ రాజులు, రామగిరి శ్రవణ్ కుమార్ ఆర్య, ప్రవీణ్ కుమార్ ఆర్య, రామదాసు ఆర్య, తుమ్మ ప్రసన్న ఆర్య తదితర సభ్యులు, వేద విజ్ఞానులు ధర్మ ప్రియ బంధువులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు యజ్ఞ ప్రసాదాన్ని స్వీకరించారు.

## రైతు సోదరులారా పొలాల్లో వరి కొయ్యలు తగలపెట్టకండి చిలుకూరు ఎస్సై హనుమానాయక్



**చిలుకూరు :- మే 25(మీడియా టుడే )**
వేసవి కాలంలో వరి పొలాలాల్లో పంటలు పూర్తి చేసిన తరువాత రైతులు వరి కొయ్యలని దగ్ధం చేస్తున్నారు అలా చేయడం వలన వ్యవసాయ భూమి సారవంతాన్ని కోల్పోతుంది వరిగడ్డి/వరికోయ్యాలని కాల్చడం వలన జరిగే నష్టాలు భూసారం నాశనం:,సేంద్రియ కర్బణం,నత్రజని,పోటాసు కాలిపోతుంది మిత్రపురుగుల మరణం : వానపములు,పంటను రక్షంచే చిన్న జీవరాసి మడిపోతుంది మానవ ఆరోగ్యానికి ముప్పు : దట్టమైన పొగ వల్ల శ్వాసకోస వ్యాధులు,అస్తమా,కళ్ళ మంటలు వస్తవిపశుగ్రాసం: జంతువులకి మేత కొరత ఏర్పడి మేత కోసం మరల ఎక్కువ ధర పెట్టవలసి వస్తుంది అగ్ని ప్రమాదాల భయం :వ్యవసాయ భూమికి దగ్గర లో ఉన్న ఇల్లులు,గడ్డివాములు,చిన్న లేదా పెద్ద వ్యాపార సంస్థలు అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది వ్యవసాయ పంట పొలాలకు వేసే మోటర్లు నీటిపారుదల పైపులు దగ్ధమై రైతులు ఇబ్బంది పడుతారు ప్రత్యన్మయ్య మార్గాలు లాభాలు :- మల్చర్/రోటవేటర్ వాడండి కొయ్యలను పొలాల్లాల్లో దున్నివేయడం వలన అవి కుళ్ళిపోయి నాణ్యమైన సేంద్రియ ఎరువుగా తయారు అవుతుంది దీని వలన అద్భుతమైన దిగుబడి వస్తుంది పర్యావరణాన్ని కాపాడండి -భూసారాన్ని పెంపొందించండి ఎవరైనా రైతులు వ్యవసాయ పొలాలాల్లో నిప్పు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని చిలుకూరు మండల ఎస్సై హనుమాన్ నాయక్ తెలిపారు

## జాఫర్‌పల్లిలో నూతన మహిళా సంఘ భవనానికి ఘనంగా భూమిపూజ

**మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట : గ్రామ ప్రజల హర్షం**



**పరిగి మీడియా టుడే, మే 25:**
మహిళా సంఘాల అభివృద్ధి, సాధికారత లక్ష్యంగా జాఫర్‌పల్లి గ్రామంలో నూతన మహిళా సంఘ భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భూమిపూజ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా డీఈఈ ఉమా చంద్ర గారు, ఎస్‌హెచ్‌జీ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు భవనం నిర్మాణం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు స్వయం ఉపాధి కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమాన్ని గ్రామస్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదికగా మారడంతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## "అన్నప్రాసన "కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యూనియన్ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉ తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మనవడు చిరంజీవి భద్రదేవ్ చౌదరి బొడెంపూడి అన్నప్రాసన మహోత్సవం ఎన్టీఆర్ జిల్లా పుట్రెల గ్రామంలోని మారెమ్మ తల్లి సన్నిధానంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యోగ సంఘ నాయకుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు టీజీఈజెఎసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు , టీ జి ఓ ఎస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు టి జి ఈ జె ఎ సి కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్ , టీజీవో అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి , హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ వరికుటి సుబ్బారావు, టీఎన్జీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రామారావు, టీజీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య , డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘల నాయకులు,కస్తాల సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, పొట్టపింజర రామయ్య, గంగవరపు నరేందర్,వేంకటపతి రాజు, మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎస్.రాంబాబు , డాక్టర్ హరీష్, బి.శ్రీనివాస్, భాస్కర్, తాళ్లూరి శ్రీకాంత్, బుస చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, బెజ్జంకి ప్రభాకర చారి, శ్రీనివాసరావు, దస్రు, ప్రవీణ్, రవి చందర్, అస్లం ఖాన్, కోటపాటి రుక్మారావు, యన్. విజయ, వీరన్న, చింతకాయల కృష్ణ, సైదులు, విజయ్, నాగాచారి, డి.వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, నాగరాజు, సలీం, పాల్గొని,చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే యూనియన్ నాయకులు, ఉద్యోగ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరవనీయులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారి భద్రదేవ్ చౌదరి బొడెంపూడి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అందరూ ఆశీస్సులు అందజేశారు.


## ఖమ్మం జిల్లా టిడిపి ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం

**-డా, వాసిరెడ్డి రామనాథం -మే 27, 28న జరిగే మహానాడు వేదికగా సప్తపది (ఏసి) ఫంక్షన్ హాల్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, టిడిపి పార్టీ జిల్లా నాయకత్వం కలిసి ఈ నెల జరగబోయే 27, 28, తేదీలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది, ఇట్టి కార్యక్రమం ఖమ్మం నగరంలోని సప్తపది (ఏసీ) ఫంక్షన్ హాల్ వేదిక నిర్ణయించడం జరిగింది, అనంతరం మహానాడు సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కన్నుల పండుగగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, వడ్డేం విజయ్, వనమా వాసు, చేకూరి చలపతిరావు, తాతా సుధాకర్, ఆర్ ఎం వరలక్ష్మి, రామయ్య, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, కాట్రం స్వామి, వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, పెనుగొండ ఉపేందర్, కిలారు సురేందర్, రాయల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారికి టీ డీ ఆర్ ద్వారా న్యాయం చేయాలి - ఎన్ సి సంతోష్



**గజ్వేల్ మే25(మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతాన్ని ఇటీవల ( హెచ్ఎండిఏ) లిమిట్స్‌లో చేర్చడం వల్ల ఇక్కడ రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇదొక మంచి అవకాశం. గతంలో (టిడిఆర్) సర్టిఫికెట్లు కేవలం కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాలకే పరిమితం కావడం వల్ల, అప్పట్లో మనం ఈ సర్టిఫికెట్లు ఇవ్వలేకపోయాము. కానీ ఇప్పుడు బాధితులకు మార్కెట్ వాల్యూ కంటే 400 శాతం (నాలుగు రెట్లు) లబ్ది చేకూరేలా GO లు ఉన్నాయని, పాలకవర్గం ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులందరికి లబ్ధి చేకూరె విధంగా మున్సిపాలిటీలోని( టిపిఎస్) సెక్షన్‌న అధికారులతో ఒక కమిటీ వేసి తక్షణమే బాధితుల వివరాలు సేకరించాలని కోరారు . అలాగే రోడ్డు విస్తరణలోని బాధితులకు గత నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం వారి ఇంటి నిర్మాణ అభివృద్ధిలో బాధితులందరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలి అని అన్నారు.

## కందివారి ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల రూరల్ సి ఐ . నాగేశ్వర్ రావు

**ఇల్లంతకుంట ఎస్ఐ . సిరిసిల్ల అశోక్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 25**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామం లోని కందివారి ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ మహా జాతర ఈ నెల 27 28 తేదీలలో ఉండగా సోమవారం రోజు సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ ఐ అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ టెంపుల్ నిర్వాహకులు కంది రాజిరెడ్డి కంది శ్రీనివాస్ రెడ్డి కంది లింగ రెడ్డి గుర్రం వెంకట్రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి కంది బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ

**-సర్పంచ్ భవాని బాలకిషన్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్**



**మర్కూక్ మే 25(మీడియా టు డే )**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం పారిశుద్ధ కార్మికులకు సర్పంచ్ భవాని బాలకిషన్ ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,కొండనోళ్ళ నరేష్,పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌మేడ్ గిఫ్ట్‌గా ప్రారంభమై వ్యాపారంగా ఎదిగిన "మినీస్ ఫ్లవర్ షాప్" యువత కృషి యొక్క శక్తి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 25:**





ఒక చిన్న హ్యాండ్‌మేడ్ గిఫ్ట్‌గా ప్రారంభమైన ఆలోచన,ఈరోజు ట్యాంక్ బండ్ వీకెండ్ స్టాల్స్ వరకు చేరుకుంది.బి.ఎస్సి అగ్రికల్చర్ చదువుతున్న ధామిని మరియు డిగ్రీ పూర్తి చేసిన విఘ్నేష్ కలిసి ప్రారంభించిన "మినీస్ ఫ్లవర్ షాప్", ప్రస్తుతం హ్యాండ్‌మేడ్ పైప్‌క్లీనర్ ఫ్లవర్స్ ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.చిన్నప్పటి నుంచే ధామినికి ఇన్ గిఫ్ట్స్, పేపర్ ఫ్లవర్స్, గ్రీటింగ్ కార్డ్స్, క్విల్లింగ్ ఆర్ట్ వంటి హ్యాండ్‌మేడ్ క్రాఫ్ట్స్‌పై ప్రత్యేక ఆసక్తి ఉండేది.తన చేతులతో అందమైన వస్తువులు తయారు చేయడం ఆమెకు ఎంతో ఇష్టం.అయితే పరిస్థితులు,జీవిత ప్రయాణంలో వచ్చిన అనేక మార్పుల కారణంగా ఆ ఆసక్తి కొంతకాలం వరకు ఒక అభిరుచిగానే మిగిలిపోయింది.అదే సమయంలో ధామిని మరియు విఘ్నేష్ ఇద్దరికీ కూడా తమకంటూ ఒక పని,ఒక గుర్తింపు, ఒక వ్యాపారం నిర్మించుకోవాలనే ఆలోచన ఉండేది.వారి ప్రయాణంలో నిజమైన మలుపు ఒక సాధారణ హ్యాండ్‌మేడ్ గిఫ్ట్‌తో ప్రారంభమైంది.మొదట్లో ధామిని విఘ్నేష్ కోసం స్వయంగా బొకేలు తయారు చేసేది.ఒక చిన్న ప్రేమతో చేసిన గిఫ్ట్‌గా ప్రారంభమైన ఆ ఆలోచన,క్రమంగా ఒక వ్యాపార అవకాశంగా మారింది. ఎక్కువకాలం గుర్తుండిపోయే మరియు ప్రత్యేకంగా కనిపించే బొకేలను తయారు చేయాలనే ఉద్దేశంతో ఆమె రిబ్బన్ ఫ్లవర్స్, క్రోషే ఫ్లవర్స్ వంటి అనేక ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తూ చివరకు పైప్‌క్లీనర్ ఫ్లవర్స్‌ను ఎంచుకుంది.పైప్‌క్లీనర్ ఫ్లవర్స్ ప్రత్యేకత ఏమిటంటే ఇవి దారాలు "(స్ట్రీముం) మరియు వైర్‌తో తయారు చేయబడతాయి.సహజ పూల మాదిరిగా కొన్ని రోజులకే వాడిపోవడం కాకుండా,ఇవి ఎక్కువకాలం పాటు నిలుస్తాయి. అందువల్ల ఇవి కేవలం ఒక బొకేగా కాకుండా,జ్ఞాపకంగా కూడా మిగిలిపోతాయి.ప్రత్యేకమైన హ్యాండ్‌మేడ్ డిజైన్,ఎక్కువకాలం నిలిచే స్వభావం వల్ల ప్రస్తుతం చాలామంది వీటిని గిఫ్టింగ్ మరియు డెకరేషన్ కోసం ఎంచుకుంటున్నారు.విఘ్నేష్ ప్రోత్సాహం,ఎన్నో గంటల శ్రమ, కొత్త డిజైన్లపై ప్రయోగాలు, నిరంతర ప్రయత్నాలు కలిసి మినీస్ ఫ్లవర్ షాప్ రూపుదిద్దుకుంది. ప్రస్తుతం వారు తయారు చేసే ప్రతి బొకేలో కేవలం కళ మాత్రమే కాదు,సమయం, శ్రమ, మరియు ప్రత్యేకత కూడా ఉంటాయి.చదువులు మరియు ఇతర పనులు కొనసాగిస్తూనే ధామిని,విఘ్నేష్ ప్రతి వీకెండ్ హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద స్టాల్ ఏర్పాటు చేసి తమ హ్యాండ్‌మేడ్ ఉత్పత్తులను ప్రజలకు అందిస్తున్నారు.మొదట్లో చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన ఈ స్టాల్‌కు ప్రస్తుతం మంచి స్పందన లభిస్తోంది.ముఖ్యంగా ఎక్కువకాలం గుర్తుగా ఉండే ఈ ప్రత్యేకమైన ఫ్లవర్స్‌పై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.సోషల్ మీడియా మరియు కస్టమ్ ఆర్డర్ల ద్వారా కూడా వీరికి మంచి ఆదరణ లభిస్తోంది. భవిష్యత్తులో తమ బ్రాండ్‌ను మరింత విస్తరించి, మరిన్ని ప్రత్యేకమైన హ్యాండ్‌మేడ్ ఉత్పత్తులను పరిచయం చేయాలనేది వారి లక్ష్యం."యువత" ఎల్లప్పుడూ తన కష్టానికి తగిన ఫలాన్ని పొందుతుంది ("కష్టానికి ఫలితం"). అంకితభావం,నైపుణ్య నిర్మాణం మరియు పట్టుదల ద్వారా,నేటి యువతరం అడ్డంకులను అధిగమించి, వారి వృత్తి, విద్య మరియు వ్యక్తిగత ప్రయత్నాలలో అపారమైన విజయాన్ని సాధిస్తున్నారు.ఒక చిన్న హ్యాండ్‌మేడ్ గిఫ్ట్‌తో ప్రారంభమైన ఈ ప్రయాణం,ఈరోజు ఒక వ్యాపారంగా మారి,తమ కలలను నిజం చేసుకునే దిశగా ముందుకు సాగుతోంది.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**- ఆర్డీఓ పార్థసింహారెడ్డి - ప్రజావాణిలో 10 ఆర్జీల స్వీకరణ**

**చేవెళ్ల మే 25 (మీడియా టుడే):**



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనేది ప్రభుత్వ సంకల్పమని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 10 ఆర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అందులో విద్యుత్ శాఖకు సంబంధించిన ఒకటి, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఒకటి, రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆరు, పెన్షన్స్ విభాగానికి చెందిన రెండు ఆర్జీలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సమీక్షించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూచించారు.

# మక్త వెంకటాపూర్‌లో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : చాకల్‌పల్లి శేఖర్**



**పరిగి మీడియా టుడే మే 25:-**

తెలంగాణ గ్రామాల అభివృద్ధి, మహిళల సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాకల్‌పల్లి శేఖర్ అన్నారు. గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మక్త వెంకటాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య (వీవో) భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కవితా హరినాథ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చాకల్‌పల్లి శేఖర్ మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రతి గ్రామంలో మహిళల అభివృద్ధి కోసం మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడం ద్వారా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఎంపీడీవో సోమలింగం, ఏపీఎం బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు వాలీబాయి, మాజీ సర్పంచ్ వెంకట్ కిషన్, నూరియా, రామారావు, లాలు, శంకర్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారమయం చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్, విద్యాసంస్థలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

**ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.**

**-ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కి పి. డి.ఎస్.యు సంఘం వినతి పత్రం అందజేశారు.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పోటీ ప్రపంచాన్ని నిర్వహిస్తూ విచ్చలవిడిగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విస్తరిస్తూ విద్యను వ్యాపారమయం చేస్తున్నాయి. విద్యా వ్యవస్థను ఒక వ్యాపారంగా మారుస్తూ ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలను ప్రభుత్వం కట్టుదిట్టంగా అరికట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల కంటే ప్రైవేటు విద్యాసంస్థలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం దగ్గర నుండి ఎటువంటి ఫీజుల నియంత్రణ లేకపోవడం వల్ల విచ్చలివిడిగా విద్యార్థుల్ని లక్ష్యంగా వాళ్ళ తల్లిదండ్రుల దగ్గర డబ్బులు దండుకుంటున్నాయి. విద్యాసంస్థలకు ప్రోగ్రామి, కరుకులం లాంటి వివిధ రకాల పేర్లు పెట్టి ఫీజుల దోపిడీకి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాల్పడుతున్నాయి.. అడ్మిషన్ ఫీజుల పేరుతోటి, బుక్స్, యూనిఫార్మ్, ఐడెంటి కార్డు మరియు వివిధ రకాల పేరుతో ఫీజుల వసులకు పాల్పడుతున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఉన్నతవైపుగా మారుస్తా అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫీజుల నియంత్రణపై ఒక చట్టాన్ని రూపొందించి ప్రతి విద్యా సంస్థల్లో వాటిని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలి. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు ఉక్కు పాదం మోపుతూ, అతిగా ఫీజుల వస్తువుల పైన ఎటువంటి భయం లేకుండా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్



విద్యాసంస్థలపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని. వాటి గుర్తింపులను రద్దు చేయడానికి కూడా ప్రభుత్వ వెనకాడకూడదని. ఫీజులను నియంత్రిస్తూ అందరికీ సమానమైన విద్యను అందజేసే వైపుగా ప్రభుత్వం ఆలోచించాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఫీజుల భారాన్ని ప్రభుత్వం తగ్గించాలి. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం తప్పక రూపొందించాలి వాటిని త్వరగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థకు విద్యార్థులకు సహకరించాలని.. కోరుతూ పిడిఎస్యు విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి గారికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు నాయకులు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు.

# నవనాథపురం నూతన కార్యవర్గానికి సన్మానం

**-సన్మానించిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 25 :**

ఆర్మూర్ లో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్, కార్యదర్శి మ్యాకల దినేష్, ఉపాధ్యక్షుడు శికారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారుడు బారడ్ గణేష్, కార్యవర్గ సభ్యుడు తమ్మె వినోద్ లకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సీఏ ఈరవత్రి రాజశేఖర్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ లోని ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక నాయకులకే పట్టం కట్టండి వచ్చే శాసనసభ ఎన్నికలలో స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారికే ఓట్లు వేసి పట్టం కట్టాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. గెలుపొందిన తర్వాత స్థానికంగా ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఫోన్ల ద్వారా సమస్యలు వినే నాయకులు అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఫోన్ లో సమస్యలు వినే నాయకులు ఎక్కువయ్యారని ఎద్దేవా చేశారు. అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే స్థానిక నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది కాబట్టి దాన్ని ప్రజలందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకొని తమకు అందుబాటులో ఉండే సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్, కొండి, మానేటి లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు




**చిలుకూరు :-మే 25(మీడియా టుడే )**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు చిలుకూరు మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్సై హనుమాన్ నాయక్ తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువకులను చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి అక్రమాలకు మరియు అరాచక పనులకు పాల్పడుతున్నారు అటువంటి వాటి నుంచి యువతను దూరం చేస్తూ మారకద్రవ్యాలను నిలిపివేసి డ్రగ్స్ ని గ్రామాలకు పట్టణాలకు వ్యాపించకుండా నిర్మూలించుటకు చేస్తున్నటువంటి మహత్తర కార్యక్రమాలు ఇవి ఇట్టి తనిఖీలలో చిలుకూరు మండల ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా వారోత్సవాల్లో పాల్గొన్న ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన మహిళా వారోత్సవాల కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రత, సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న జిల్లావ్యాప్తంగా 'ఇందిరమ్మ ఇళ్ల' సామూహిక -గృహప్రవేశాలు కలెక్టర్ రాజర్షి షా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25**
రాబోయే జూన్ 1వ తేదీన జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయం నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, సామూహిక గృహప్రవేశాలు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల సర్వే, నిలిచిపోయిన ఇళ్ల పనులపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గృహప్రవేశాల కింద మొత్తం 2,773 ఇళ్ల లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటివరకు 1,708 ఇళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 1,065 ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని హౌసింగ్, మండల అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ నాటికి ఈ ఇళ్లన్నింటినీ సిద్ధం చేసి, లబ్ధిదారులతో ఉమ్మడిగా గృహప్రవేశాలు చేయించేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మరోవైపు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియలో భాగంగా జిల్లాలోని అర్హులైన లబ్ధిదారుల గుడిసెల వివరాలను గెజిటెడ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే చేయించాలని ఆదేశించారు. ఈ సర్వే నివేదికలను నేరుగా కలెక్టర్ లాగిన్‌కు పంపాలని, తద్వారా వీలైనంత త్వరగా వీటికి శాంక్షన్ ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. వీటితో పాటు జిల్లాలో ఇంకా పనులు ప్రారంభం కాని ఇళ్లు ఉంటే, వెంటనే లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ నోడల్ అధికారి శంకర్, ఈడియం రవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీడీఓలు, ఈఈలు, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 25**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఓ యువకుడు ఫ్రెంచ్‌కట్ గడ్డంతో, రెండు జతల బట్టలున్న బ్యాగుతో ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం కోసం వచ్చినట్లు తెలుస్తోంది.అనంతరం చెక్‌డ్యాం వద్ద స్నానం చేయడానికి నీటిలోకి దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మునిగిపోయినట్లు సమాచారం. చెక్‌డ్యాం ఒడ్డున బట్టలు, బ్యాగు కనిపించడంతో అనుమానం చెందిన స్థానికులు వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గజఈతగాళ్ల సహాయంతో నీటిలో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ ఎలాంటి వివరాలు లభించలేదు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతుడి ఫోటో ఆధారంగా ఎవరైనా గుర్తిస్తే పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ (87126 57920), మెదక్ రూరల్ సీఐ జార్జ్ (87126 57916)లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఫిర్యాదు దారుల సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25**
ఫిర్యాదు దారుల సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదు దారులు నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యల ను తెలియజేశారు. విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ బాధితుల సమస్యలను పరిష్కరించడానికి ఆదేశాలను జారీ చెషారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ఉన్న నమ్మకం మరింత పెంపొందించబడుతుందని, ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవం పెరుగుతుందని తెలిపారు. బాధితులకు అన్యాయం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో 32 ఫిర్యాదులను నమోదు కాగా అందులో భార్యాభర్తల సమస్యలు, కుటుంబ సమస్యలు, కేసుల సమస్యలు, భూ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ప్రశాంతమైన వాతావరణంలో జిల్లా కొనసాగడానికి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని, వాటిని తుడిచి పెట్టే దిశలో ప్రజల భాగస్వావ తప్పనిసరి అని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం అయినా 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 41 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే , ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 25**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ఐపీఎస్ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలు

### - హాజరై ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా 'మున్సిపల్ చైర్మన్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25**
మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "మిషన్ శక్తి" మహిళా వారోత్సవాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల రక్షణ, భద్రత, ఆరోగ్యం, వారి ఆర్థిక స్వావలంబన సాధించడమే "మిషన్ శక్తి" యొక్క ముఖ్య ఉద్దేశమని, సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా వారోత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వారోత్సవాలు నేటి (మే 25) నుండి 30 వరకు జిల్లావ్యాప్తంగా మహిళా చట్టాలు, ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం, స్వయం ఉపాధి వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు అన్ని రకాల స్కానింగ్‌లు, వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ సెంటర్లకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. మహిళలు రక్తహీనతను జయించడానికి నిత్యం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకోవాలన్నారు. అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర ఉండే



ప్యాకేజ్డ్, జంక్ ఫుడ్స్ వల్ల చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ వంటి వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తూ "సే నో టు జంక్ ఫుడ్" అని పిలుపుని చ్చారు. ఇంట్లో వండుకునే జొన్న రొట్టెలు, సాంప్ర దాయ ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగే అన్ని అవగాహన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. మహిళల్లో ఈ అంశాలపై ఆశా కార్యకర్తలు, టీచర్లు, ఏఎన్ఎంలు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్, అంగన్వాడీ స్టాల్ లను సందర్శించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులకు మెమొంటో లను ముఖ్య అతిథులు అందజేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, సంబంధిత శాఖల అధికారులు, పర్యవేక్షకులు, అంగన్‌వాడీలు, మహిళలు, సఖి కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో ఉన్న ఎరువుల గోడౌను వెంటనే తొలగించాలి

### ప్రజావాణిలో కలెక్టర్ కిఫిర్యాదు చేసిన కంచర్ల దేవి ప్రసాద్




**నేలకొండపల్లి మే 25 మీడియా టుడే**
నేలకొండపల్లి పట్టణంలోని కూసుమంచి రోడ్డులో ఇళ్ల నివాసాల మధ్య ఎరువుల షాపు గోడౌన్ ఏర్పాటు చేయటం వల్ల ఎరువుల వాసన వచ్చి ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని కంచర్ల దేవి ప్రసాద్. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. కూసుమంచి రోడ్డు లో గల మా ఇంటి ముందు భాగంలో జి రామారావు ఎరువుల షాపు గోడౌన్లను చాలా ఎత్తుగా నిర్మించారని. ఆ ఎత్తుకు సరిపడే విధంగా రాత్రిపూట మట్టి పోసిఎత్తు పెంచారని దేవి ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు.రాత్రికి రాత్రి మట్టి పోసి సీసీ రోడ్డు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.జి రామారావు.ఎలమంద.ఇద్దరు కలిసి అక్రమంగా సీసీ రోడ్డు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రసాద్ పేర్కొన్నారు.వారి వ్యాపార సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ పెద్దల అండ దండలతో రోడ్డు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కూసుమంచి మెయిన్ రోడ్డు కంటే చాలా ఎత్తుగా మట్టి పోశారని దీంతో మా ఇల్లుచాలా కిందకైందని వర్షాకాలంలో కొద్దిపాటి వర్షం వచ్చిన నీళ్లు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు.మెయిన్ రోడ్డుకు గల కల్వర్టు స్థాయికి సమానంగా రోడ్డును లెవెల్ చేయాలని.ఇళ్ల మధ్యన ఉన్న ఎరువుల గోడౌను వెంటనే మార్చాలని. దేవి ప్రసాద్ కోరారు.

## విద్యుత్ షాక్ తో గృహిణి మృతి

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**
విద్యుత్ షాక్ కు గురై ఓ వివహిత మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముద్దపూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దపూర్ గ్రామానికి చెందిన పోలీసు పార్వతి (35) సోమవారం ఉదయం కూతురు స్సారీ పంక్షన్ ఉండడంతో అల్మరలో ఉన్న బట్టలు తీసుకునేందుకు వెళ్లగా ఆల్మరా పై ఉన్న విద్యుత్ తీగలను ఎలుకలు కొట్టడంతో విద్యుత్



సరఫరా కావడంతో విద్యుత్ షాక్ గురై అయి అరవడం తో కుటింబికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మెదక్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలుపడంతో వెంటనే కుటింబికులు పాపన్న పేట పోలుసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి మృతురాలి భర్త రవి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

మీడియా టుడే
మంగళవారం, మే 26, 2026

## డంపింగ్ యార్డ్ వద్దు..పరిశ్రమలు ముద్దు

**కెసిఆర్ హయాంలో బతుకు దెరువు**

**రేవంత్ హయాంలో బతుకు కరువు**

**డంపింగ్ యార్డ్ కాదు యువతకు ఉద్యోగాలు కావాలి.**

**బిఆర్ఎస్ ఉద్యోగాల కోసం కేటాయిస్తే...! కాంగ్రెస్ డంపింగ్ యార్డ్ కు కేటాయింపుల..!**

**అధికారులు డంపింగ్ యార్డ్ పై స్పష్టత ఇవ్వాలి.**

**హామీ రాని పక్షంలో రైతాంగ పోరాటంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే25**

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం భూములు సేకరిస్తే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ పేరుతో అటు రైతులను ఇటు నిరుద్యోగులను రోడ్డున పడేస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ప్రభుత్వంపై గరమయ్యారు. డంపింగ్ యార్డ్ వద్దు.. పరిశ్రమలు ముద్దు.. అని నినాదంతో సోమవారం బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భూముల వద్ద కలియ తిరిగి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ ఏర్పాటు పట్ల పత్రికల్లో వస్తున్న కథనాలపై అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నాలుగు రోజుల్లో జిల్లా అధికార యంత్రాంగం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతాంగ పోరాట ఉద్యమంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమీపంలోని పవిత్ర జహంగీర్ పీర్ దర్గా ఉందని డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో అక్కడి పవిత్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. రైతులకు ఎదురు తిరిగి నిలిచిన చరిత్ర ఏ ప్రభుత్వానికి లేదని, ఏకోపార్క్ పేరుతో చెత్త కుప్పం తీసుకువస్తే ఏమాత్రం సహించేది లేదని అన్నారు. ఉద్యోగాలు వస్తాయని పిల్లల జీవితాలు బాగుపడతాయని భూములు ఇస్తే డంపింగ్ యార్డ్ తో యువతకు ఏం సమాధానం చెప్తారో చెప్పాలన్నారు. 10 గుంటల భూమి అమ్ముకొని రైతులు తమ పిల్లల పెళ్లిళ్లు చేస్తామన్న ధైర్యంతో రైతులు ఉండేవారని, నాడు ఆ పరిస్థితి లేక రైతులంతా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఏ ఒక్కరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. డంపింగ్ భూతాన్ని తరిమికొట్టేంతవరకు నిరంతరం పోరాటం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బాబు రాజ్ నాయక్, ప్రతాపరెడ్డి, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు ప్రజాప్రతినిధులు, యువకులు, వివి ధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు


**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**

పాపన్నపేట మండలం అన్నారం గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం వివరాలు....మండల పరిధి అన్నారం గ్రామ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 3,490లనగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎక్కడైనా జూదం ఆడితే చట్ట పరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

### షాద్ నగర్ 11వ వార్డు మహిళా కౌన్సిలర్ పిల్లి శారద

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే25**



తన వార్డులో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తన ఆహ్వానించకుండా అవమానించి విస్మరించారని ప్రోటోకాల్ నిబంధనను పాటించలేదని ఆరోపిస్తూ షాద్ నగర్ పట్టణంలోని 11 వ వార్డు బిఆర్ఎస్ మహిళా సభ్యురాలు పిల్లి సరదా శేఖర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అదేవిధంగా అదనపు కలెక్టర్లకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్ జిల్లా కలెక్టర్ ను కలుసుకొని ఫిర్యాదు పత్రాన్ని అందజేసినట్లు మీడియాకు ప్రకటన విడుదల చేశారు ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడ్డ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో కోరారు. తన వార్డు పరిధిలో హెచ్ఎండిఏ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు వచ్చారని ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించకుండా తనకు సమాచారం ఇవ్వలేదని కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే వార్డు పరిధిలోకి ఈ పనులు రావు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని శారద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు ఆమె తెలిపారు..

## బక్రీద్ పండుగను సోదరభావంతో జరుపుకోవాలి

**జిల్లా ప్రజలందరికీ ముందుగా బక్రీద్ శుభాకాంక్షల**

**కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ షకీల్**



**వికారాబాద్ మీడియా టుడే మే 25:-**

రాబోయే బక్రీద్ పండుగను ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ షకీల్ కోరారు. బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి, మానవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ షకీల్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ ప్రజల మధ్య ప్రేమ, సోదరభావం, ఐక్యతను పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహకారంతో కలిసి జీవించాలని సూచించారు. పండుగ సందర్భంగా పేదలను ఆదుకోవడం, అవసరమైన వారికి సహాయం చేయడం బక్రీద్ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.అలాగే పండుగను సంతోషంగా జరుపుకుంటూనే పరిశుభ్రత, భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ బక్రీద్ పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షిస్తూ ముందుగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## “?ఓటరు సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే"వీర్లపల్లి శంకర్"**

**పట్టణ కౌన్సిలర్లకు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**

**మ్యాపింగ్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది జాగ్రత్త**

**అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలపై అలర్ట్ ఉండండి**



దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్ని కల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ షాద్ నగర్ లో ముమ్మరంగా సాగబోతోందనీ ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం కేంద్రం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకున్న విషయం తెలిసిందేనని అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలపై అందరూ అలర్ట్ గా ఉండండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ కౌన్సిలరకు వార్డు ఇంచార్జ్ లకు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ ఓటర్ మ్యాప్ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్ రైతుల కౌన్సిలర్లు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ల సవరణలో భాగంగా అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలు చేపడతారనీ ప్రాథమిక దశలో భాగంగా ప్రస్తుతం 'సర్' మ్యాపింగ్ ప్రక్రియను ముమ్మరంగా చేపడుతున్నారనీ త్వరలోనే 'సర్' షెడ్యూల్ మొదలవుతున్నందున బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రి యలో వేగం పెంచారనీ దీనిపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని నిజమైన ఓటర్లు లిస్టులో ఉండేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత కౌన్సిలర్ల పై ఇతర పార్టీ నాయకుల పై ఉందని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ఓటర్లతో కొత్త జాబితా విడుదల చేయాలనే సంకల్పంతో ఎన్నికల సంఘం 'సర్'కు శ్రీకారం చుట్టిందనీ ఇందులో భాగంగా పకడ్బంధీ గా సర్వే నిర్వహించి నియోజక వర్గాల వారీగా ఓటరు జాబితాలను తయారు చేయడం కోసం ముందుగా మ్యాపింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపడతారనీ ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న ప్రకటిస్తారన్నారు. తుది ఓటర్ల జాబితాలను అక్టోబర్ 1న విడుదల చేస్తారనీ, మ్యాపింగ్ ప్రక్రియను ప్రతి శాసనసభ నియోజక వర్గానికి ఒక ఎలక్టోర ల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) పర్యవేక్షిస్తున్నారన్నారు. వీరికి తోడుగా ప్రతి మండలానికి ఒక ఏఈఆర్వో (తహసీల్దార్) పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారనీ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను త్వరలో ముగించడం ద్వారా 'సర్'ను ప్రారంభించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారనీ దీనిపై పూర్తిగా సమీక్షించి బాధ్యతలు తీసుకొని ప్రతి ఒక్కరు మధురైతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కౌన్సిలరకు వార్డు ఇంచార్జ్ లకు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ ఓటర్ మ్యాప్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, కౌన్సిలర్ బచ్చలి నరేష్ , శిరీష అనిల్ కుమార్,రాజు నాయక్, కొప్పున్నూరి ప్రవీణ్ కుమార్, శ్రావణి, దిలీప్, రిజ్వాన బేగం, మరియ బేగం, నిజియ బేగం సంతోషి భాయి, అగ్గనూర్ విశాల,పెంటయ్య , మురళీమోహన్ (అప్పి), నాగమణి, బీరప్ప, జయప్రకాష్, శ్రీశైలం గౌడ్, భాగ్యలక్ష్మి, మంజుల, శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్. ఇబ్రహీం, సర్వర్ పాషా, సాదిక్, ముబారక్ అలీఖాన్, సయ్యద్ ఖదీర్, సుజీవన్, మంగ మధు, అర్జున్ లక్ష్మణ్, బీరప్ప, శంకర్, రమేష్, మనీష్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా ప్రభుత్వం, మహిళా సాధికారతకు పెద్దపీట

**ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి**

**అద్దె బస్సుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి -, కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు మే25 (మీడియా టుడే ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాన్ని పురస్కరించుకుని మండల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ అద్దె బస్సులను వారికి అందజేశారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి ద్వారా మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను, రేషన్ కార్డులను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల స్వల్ప కాలంలోనే కేవలం నిజామాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు.రూ. 1100 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. కేవలం మహిళలు అనే కాకుండా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు ఎంతమాత్రం లేదన్నారు. ప్రజలు కూడా వాస్తవాలను గమనించాలని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పిల్లల చక్కటి భవిష్యత్తు కోసం అన్ని వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులలో చేర్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని, తద్వారా అనవసర ఆర్థిక దుబారాను నివారించుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యాల పరిరక్షణకు దోహదపడే ఆహార ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే జిల్లాకు 18 అద్దె బస్సులను కేటాయించిందని తెలిపారు. అద్దె బస్సుల నిర్వహణను పక్కాగా పర్యవేక్షణ జరపాలని సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిజామాబాద్ జిల్లాలోనే అత్యధికంగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే వ్యాపార పరంగా అద్భుత విజయాలు సాధించవచ్చని అన్నారు. నిజామాబాద్ నగరంలో కలెక్టరేట్ కు ఆనుకుని అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనం త్వరలోనే అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఏ సాయన్న, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలత, మండల మహిళా సమాఖ్యల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే కాలే యాదయ్య - ముడిమ్యాలలో విత్తనాల పంపిణీ ప్రారంభం**




**చేవెళ్ల మే25( మీడియా టుడే)**

చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలోని పిఎసిఎస్ సొసైటీలో రైతులకు జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గం చేవెళ్లేనని తెలిపారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.జనుము విత్తనాల పూర్తి ధర క్వింటాలుకు రూ.15,550 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. దీంతో రైతులు రూ.7,775 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 40 కేజీల జనుము విత్తనాల బ్యాగ్‌కు రైతులు రూ.3,110 చెల్లించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, బల్వంత్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, డైరెక్టర్ నరేందర్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, లీడ్ ఇండియా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ జంగారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, సర్పంచులు రామచంద్రయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన హోటల్ మానేజ్మెంట్ పరీక్ష వాయిదా




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 25 : "ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్)" కారణంగా 28/05/2026న జరగాల్సిన హోటల్ మేనేజ్మెంట్ ×× సెమిస్టర్ పరీక్ష (అకామడేషన్ ఆపరేషన్స్ - ××) వాయిదా పడింది.ఇంకా, ఇంతకుముందు ప్రకటించిన సమయాల ప్రకారమే, ఎటువంటి మార్పు లేకుండా అదే పరీక్షను ఆయా కేంద్రాలలో 05/06/2026న నిర్వహిస్తామని పరీక్షల నియంత్రణాధికారి డా. డి. సురేష్ కుమార్ తెలిపారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**దరఖాస్తుల పరిశీలనలో జాప్యం వద్దు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(మీడియా టుడే)మే 25:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) చంద్రావతితో కలిసి ఆయన అర్జీదారుల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 184 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలు భరించి కలెక్టరేట్‌కు వస్తారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించాలని సూచించారు.

**ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఏవైనా కారణాలతో దరఖాస్తులను తిరస్కరించాల్సి వస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంపై మహిళలకు అవగాహన

**చేవెళ్లలో ఉమెన్స్‌వీక్ సందర్భంగా వంటల పోటీలు**



**చేవెళ్ల మే 25 (మీడియా టుడే)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో సోమవారం ఉమెన్స్‌వీక్‌ను పురస్కరించుకుని చేవెళ్లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు లభించే ఆహార పదార్థాలు, ఆహార వైవిధ్యంపై మహిళలకు అవగాహన కల్పించారు. చేవెళ్ల మూడో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి హాజరై మాట్లాడారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి ఇంట్లో తయారుచేసిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్‌వాడీ టీచర్ అఫియా నూర్జహాన్, పిల్లల తల్లులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు.



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 25:** జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలలో భాగంగా సోమవారం యోగానంద సరస్వతి స్వామీజీ శ్రీరామ్ చంద్ర గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి అదిలాబాద్ పుష్కరస్నానం అచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ధర్మకర్తలు స్వామివారికి ప్రత్యేక ఆహ్వానం పలికి స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసినారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతో ఉండాలని కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి అదిలాబాద్ వారి సన్నిధిలో కోరుకున్నారు.

# అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం

**అవగాహన సదస్సులో జిల్లా సంక్షేమ అధికారి శారద**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వేడుకల్లో భాగంగా కార్యక్రమాలు**

**కిషోర్ బాలబాలికలకు ఉచిత వైద్య పరీక్షలు.. ఉత్సాహంగా వంటల పోటీలు**

**మూడు చింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో ఘనంగా నిర్వహణ**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(మీడియా టుడే) మే 25:**

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రభుత్వం కార్యక్రమం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. మూడు చింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలబాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లు ఈ కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు, వారి ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తల్లిదండ్రులు, పిల్లలకు సమతుల ఆహారం యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంటల పోటీల్లో పిల్లల తండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం మున్సిపల్ వైద్య అధికారులు, సిబ్బంది కలిసి అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, వైద్య సూచనలు అందజేశారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి:ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ,.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం మరియు ఇతర పౌష్టికాహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారం, పరిశుభ్రతపై సమాజంలో మంచి అవగాహన ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు శ్రీదేవి, శిరీష, జాం రవి,కౌన్సిలర్లు, మెడికల్ అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పెద్ద సంఖ్యలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 40 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాదు మే25 (మీడియా టుడే ప్రతినిధి):** ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదులకు సంబందించిన 40 ఫిర్యాదు లను స్వీకరించారు.

# పంట వ్యర్థాలు కాల్చొద్దు రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

**డా. బి. గోపి, ఐఏఎస్ - సంచాలకులు, వ్యవసాయ శాఖ, తెలంగాణ**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25**

రాష్ట్రంలో ఈ యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి పంట సాగు జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం వరి కోతలు దాదాపు పూర్తయ్యాయి. రాబోయే వానాకాల పంటల సాగు కోసం రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్న తరుణంలో గత పంటకు సంబంధించిన అవశేషాలను తొలగించేందుకు అత్యంత సులభమైన మార్గంగా పంట వ్యర్థాలను కాల్చివేయడం జరుగుతున్నదని వ్యవసాయ శాఖ గమనించింది.అయితే పంట అవశేషాలను కాల్చడం వల్ల రైతులకు లాభాల కంటే అధిక నష్టాలు కలుగుతున్నాయని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. పంట వ్యర్థాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం పదార్థం దెబ్బతినడంతో పాటు నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా నశిస్తాయి. దీని ప్రభావంతో భూసారం తగ్గి, భవిష్యత్‌లో రసాయన ఎరువులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.అదేవిధంగా పంట వ్యర్థాల దహనం వల్ల గాలి కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో మంటలు వేగంగా వ్యాపించి ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాల బహిరంగ దహనాన్ని పూర్తిగా నిషేధిస్తూ పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ జి.ఓ.ఎంఎస్ నెం.27 ప్రకారం కఠిన చర్యలు అమల్లో ఉన్నట్లు తెలియజేయబడింది. భూములపై, చెత్త మైదానాల్లో (ల్యాండ్‌ఫిల్ సైట్లలో) లేదా ఇతర ప్రదేశాలలో వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం పూర్తిగా నిషేధించబడింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిహార రుసుము విధించబడుతుంది.లి సాధారణంగా చెత్తను కాల్చినట్లయితే రూ.5,000/- పర్యావరణ పరిహారం విధించబడుతుంది.లి భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చినట్లయితే రూ.25,000/- పర్యావరణ పరిహారం విధించబడుతుంది.ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై చెత్తను బహిరంగంగా కాల్చకుండా సహకరించాలని విజ్ఞప్తి చేయబడుతుంది.పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా భూసారం మెరుగుపడటంతో పాటు సేంద్రియ కార్బన్ పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వినియోగం తగ్గి పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ సూచించింది. అలాగే వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని పేర్కొంది.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది రైతులు ఇప్పటికీ పంట వ్యర్థాలను కాల్చివేస్తున్నారని తెలిపారు. ఇటీవల భూపాలపల్లి జిల్లాకు చెందిన రైతులు చాగర్ల చంద్రమౌళి, భాగ్యమ్మలు పంట వ్యర్థాలు కాల్చే క్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన తీవ్ర విచారం కలిగించిందని తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు కిందిస్థాయి సిబ్బందికి మెమోలు జారీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు డా. బి. గోపి, ఐఏఎస్ తెలిపారు.రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి భూముల సారాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్.**



**నడిగూడెం మే 25(మీడియా టుడే)-;** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత నిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు10 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే మహిళా సంఘాలకు సంబంధించిన వివో బిల్డింగు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళల కొరకు అనేక పథకాలు చేపడుతుందని మహిళా సంఘాలకు బస్సులు కేటాయించడం,పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం వివో బిల్డింగుల నిర్మాణాల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఆర్ ఏఇ లావణ్య, ఏపిఎం దుర్గాప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనీషా ప్రదీప్, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, షేక్ మౌలానా, శ్రీరాముల శ్రీనివాస్, బోళ్ల సీతారామరెడ్డి,గుండు పాపయ్య,సీసీ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మండల సమైక్య సభ్యులు రేఖాలత,షేక్ రజియా, అకౌంటెంట్ జ్యోతి,వివోలు నోసిన లావణ్య,కన్నేబోయిన

# మహిళల భద్రతకు కార్యాలయాల్లో ప్రత్యేక కమిటీలు తప్పనిసరి..!

**వేధింపులకు చెక్.. 'షీ-బాక్స్' ద్వారా నేరుగా ఫిర్యాదులకు అవకాశం**

**లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి : జిల్లా సంక్షేమ అధికారి శారద**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(మీడియా టుడే) మే 25:**
కార్యాలయాల్లో మహిళలకు భద్రత, గౌరవం, వేధింపులు లేని పని వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం--2013 అమలును మరింత కఠినతరం చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సంక్షేమ శాఖ ఆదేశించింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఈ చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి శారద స్పష్టం చేశారు. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం జిల్లా యంత్రాంగం చర్యలను మరింత వేగవంతం చేసినట్లు తెలిపారు. పది మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్న ప్రతి కార్యాలయం, సంస్థ, పరిశ్రమ, విద్యాసంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ఏర్పాటు చేయడం చట్టరీత్యా తప్పనిసరి అని ఆమె పేర్కొన్నారు. మహిళలకు కార్యాలయాల్లో ఎదురయ్యే లైంగిక వేధింపుల ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తమ వద్ద ఏర్పాటు చేసిన అంతర్గత కమిటీల వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న అధికారిక 'షీ-బాక్స్' పోర్టల్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. మహిళలు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయగలిగే విధంగా ఈ సదుపాయం రూపొందించబడిందని తెలిపారు. పది మందికి తక్కువ ఉద్యోగులు ఉన్న చిన్న ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు లేదా అంతర్గత కమిటీలు లేని కార్యాలయాల్లో పనిచేసే మహిళల కోసం జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ (ఎల్‌సీసీ) అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. బాధితులు ఈ కమిటీని నేరుగా సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఈ చట్టం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, జీహెచ్‌ఎంసీ పరిధిలోని సంబంధిత అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ,... పనిచేసే ప్రాంతాల్లో ఎలాంటి వేధింపులు ఎదురైనా మహిళలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితుల వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.మరింత సమాచారం కోసం *dwowcdscmedchal @gmail.com, hewmedchal@gmail.com ఈమెయిల్ ఐడీల ద్వారా జిల్లా సంక్షేమ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# వీవోఏలకు కనీస వేతనం చెల్లించాలి

**. ప్రభుత్వం పనులను గుర్తించేవరకు సమ్మె కొనసాగింపు - మండల అధ్యక్షురాలు కవిత**



**చేవెళ్ల మే 25 (మీడియా టుడే)**
చేవెళ్ల మండల కేంద్రంలోని మండల మహిళా కార్యాలయం ఎదుట కొనసాగుతున్న వీవోఏల సమ్మె సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న వీవోఏలను ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో వీవోఏలు 30కి పైగా బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందడం లేదన్నారు. మహిళా సంఘాల లైవ్ మీటింగ్‌లు నిర్వహించడం, గ్రామ సంఘ సమావేశాలు నిర్వహించడం, వీవోఎస్ఎస్‌జీ అకౌంటింగ్ యాప్, సెర్ప్ ప్రొఫైల్ యాప్, లోకాస్‌లో గ్రామ సంఘాలు, చిన్న సంఘాల లావాదేవీల నమోదు, బ్యాంక్ లింకేజీ లక్ష్యాల సాధన, వ్యాపార రుణాల మంజూరు, కొత్త--పాత సంఘాల ఆన్‌లైన్ ఎంట్రీలు, ఎంఎస్ఎంఈలో ఉద్యమ్ ఆధార్ నమోదు వంటి అనేక పనులు చేస్తున్నామన్నారు.అలాగే ఉల్లాస్, అమ్మకు అక్షరమాల, ఇందిరమ్మ చీరల పంపిణీ, శ్రీనిధి రుణాలు, ఎన్‌పీఏ సంఘాల అప్పుల వసూళ్లు, మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడం, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించడం, మంత్రుల సమావేశాలకు జన సమీకరణ వంటి బాధ్యతలు కూడా వీవోఏలే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఇంతటి బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని, సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సలహాదారుడు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల, కోశాధికారి రావుల జ్యోతి, వీవోఏలు శంకర్, స్వప్న, సుమలత, మంజుల, సుజాత, అమృత, ఎస్.లలిత, డి.లలిత, అస్రాబేగం, మాధవి, జంగయ్య, రాములు, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొత్తూరు,షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన**

**కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అభిమానులు**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే 25:**
షాద్‌నగర్ పట్టణంలో కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన అభిమానులు అనుచరులు ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మధుసూదన్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు కొంతమంది రోగులు వారి కుటుంబ సభ్యులు అభిమానులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల సంఖ్య అధికంగా ఉంటుంది అని తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడని కొనియాడారు పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అభిమానులుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి,మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్షి దశరథ్,మక్తగూడ ఉప సర్పంచ్ వెలుగని రాములు గౌడ్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, వార్డు సభ్యులు జయేందర్ రెడ్డి, బోకుల రాజు,రాజేష్,తీగపూర్ శ్రీను, సతీష్ గౌడ్,శ్రీశైలం,పాపిరెడ్డి,దామోదర్ రెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి,నరేష్,భరత్ రెడ్డి, పి శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లపై

# సరస్వతి ఘాట్ వద్ద భక్తులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి /కాళేశ్వరం మీడియా టుడే మే 25**
: జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం సరస్వతి ఘాట్ వద్ద భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సరస్వతి ఘాట్, అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ భక్తులతో కలిసి ఫోటోలు దిగారు. పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి,సాంస్కృతిక కార్యక్రమాలను తప్పక వీక్షించాలని భక్తులకు సూచించారు.అనంతరం ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ వైద్యులతో మాట్లాడారు. అత్యవసర సేవల కోసం వచ్చే భక్తులకు తక్షణమే చికిత్స అందించి,పూర్తిగా కోలుకున్న తరువాత మాత్రమే వారిని పంపించాలని వైద్యులకు ఆదేశించారు.అలాగే పుష్కరాలకు విచ్చేసే ప్రతి భక్తునికి ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం మ్యూజియాన్ని పరిశీలించిన కలెక్టర్,అక్కడికి వచ్చే భక్తులకు శిలా సంపద యొక్క ప్రాముఖ్యత సమగ్ర సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలనిసిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, దేవాదాయ శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరెడ్డిగూడెం లో వివో బిల్లింగ్ ఓపెనింగ్



**మీడియా టుడే గరిడేపల్లి మే 25:**
మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో నూతన వివో బిల్లింగ్ ఓపెనింగ్ చేశారు ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ సరోజ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగనాథ్, సర్పంచ్ కేతపల్లి నరసయ్య, ఉపసర్పంచి మేకల మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి రేణుక, సీసీ సైదులు, వివో.అధ్యక్షురాలు పత్తిపాటి రేణుక, వివో ఏ.కందుల వెంకన్న,గ్రామ మహిళ సంఘ సభ్యురాలు మరియు మహిళా సంఘ సభ్యులు గ్రామ పెద్దలు మరియు నాయకులు అందరు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 177 ఫిర్యాదులు

**నిజామాబాదు మే 25 : (మీడియా టుడే ప్రతినిధి)**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 177 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి.భుజంగరావుతో పాటు ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ బి.గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ కి వినతి పత్రం అందించిన రాంనగర్ వాసులు

**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా మే 25 :**



ఆర్మూర్ పట్టణంలోని రాం నగర్ లో దొంగల బెడద ఎక్కువగా ఉందని రాం నగర్ కాలనీవాసులు పోలీస్ శాఖ వారికి రోజు పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను కోరారు. పట్టణంలో దొంగల బెడద ఎక్కువగా ఉందని, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి, ఎవరు లేని సమయంలో దొంగలు ఎక్కువగా తిరుగుతున్నారని, ద్విచక్ర వాహనములు, సెల్ ఫోన్లు, ఇంట్లో చొరబడి బంగారం ఎత్తుకొని పోతున్నారని రామ్ నగర్ లో భయానక వాతావరణం ఏర్పడుతుందని నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ లో గంజాయి మద్యం తాగుతు యువత చెడిపోతుందని, గంజాయి తాగి భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. పోలీసులు రాంనగర్ కాలనీలో దొంగల బెడద ఎక్కువ ఉన్నందున రోజువారీగా పెట్రోలింగ్ నిర్వహించాలని మత్తు పదార్థాలపై అధికారులు దృష్టి పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని రాంనగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

# ఎండ సహాయక చర్యలు చేపట్టాలి సిపిఎం డిమాండ్



**మీడియా టుడే గరిడేపల్లి మే 25:**
ఈరోజు గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి సంబంధిత ఆర్ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ ఎండలు రాష్ట్రవ్యాప్తంగా 45 46 డిగ్రీల సిఎస్ ఉండటం వలన ప్రజలు చివర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలు నిష్ట పెట్టుకుని మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఓరస్ ప్యాకెట్లు గ్రామాల్లో గ్రామ పంచాయతీల దగ్గర ప్రజలందరి పిలిచి ఎండ తీవ్రత గురించి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కోరారు దాంతోపాటు గ్రామాల్లో మంచినీటి సౌకర్యం పై హారాతీయాలని మంచినీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కిందిస్థాయి ఉద్యోగులని ఎండలు దృష్టిలో పెట్టుకొని సమన్యాయం పాటించి కిందిస్థాయి ఉద్యోగాలను కూడా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని కోరారు ఎలక్ట్రిసిటీ అధికారులని మండల పరిషత్ హెల్త్ ఆల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి అధికారులు పురమాయించి గ్రామసభలు ఏర్పాటు చేసి మంచినీటిపై కరెంటుపై ఎండ తీవ్రత పై పవర్ ఎస్ ప్యాకెట్ల వలన జరిగే ఉపయోగం గురించి అన్నిటిపై తగు చర్యలు తీసుకునేటట్టుగా తాసిల్దార్ గారు వెంటనే మీటింగ్ కండక్ట్ చేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మండల సైదులు కార్యంగుల పాపయ్య ఆర్ నాగరాజు చిలకపత్రి జీలకర్ర పెంటయ్య మార్కపొడి వీరస్వామి నంద్యాల పిచ్చిరెడ్డి విజయ్ బెజ్జం గోపి రాములమ్మ రాచమల్ల సుధాకర్మండవ వెంకటమ్మ అమరవరపు నాగయ్య పాల్గొన్నారు.

# గాలిపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి 9 వ వార్షికోత్సవం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 25**




ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 9 వ వార్షికోత్సవం వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు . ప్రత్యేక పూజలు గణపతి పూజ,పచామృతాబిషేకం పాలాభిషేకం, సిందూర అలంకరణ పశాపర్చన . నైవేద్యం ననీరాజనం సమూహిక హనుమాన్ పారాయాణంలు జరుగును వేద పండితులు వేణుగోపాల శర్మ పర్యవేక్షణ లో నిర్వహింస్తారు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన , అనంతరం వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం కలదు అని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ మరియు సభ్యులు తెలిపారు

## ట్రాన్స్కో ఏ ఈ కి వినతి పత్రం అందజేత

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 25 :



ఆర్మూర్ పట్టణంలోని రాంనగర్ డెవలప్మెంట్ కమిటీ తరపున కరెంట్ సప్లైతో ఇబ్బంది పడుతున్నాం రాత్రివేళ చాలా కష్టం అవుతుందని కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని నజ్మా ఏ ఈ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం ఏ ఈ మాట్లాడుతూ రెండు రోజుల తర్వాత కాలనీవాసులకు ఇబ్బంది పడనవసరం లేదని హామీ ఇచ్చారు. డీపీఆర్ కంప్లీట్ అయిందని అన్నారు. ఇందులో భాగంగా కమిటీ తరపున సుద్దాల శ్రీనివాస్, సైబా సుధాకర్, ఈశ్వర్, సుంకం మురళి, డీకే. శ్రీహరి సుద్దాల సతీష్, ఆల్గోట్ మురళి, వినతి పత్రం అందజేశారు.

## కుంభి గ్రామంలో కూలిన భారీ వృక్షాలు తప్పిన పెను ప్రమాదం





భైంసా మే 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

కుంభి గ్రామంలో సోమవారం సాయత్రం గాలి వాన బీభ త్సం సృష్టించింది దీంతో భారీ వృక్షాలు నేలకొరిగాయి చెట్లు కిందికి విద్యుత్ తీగలు ఉండడంతో చెట్లు ఒక పక్కకుపడిపోవడంతో ఇవ్వరికి ఎటువంటు ప్రమాదం జరగలేదు కొత్త స్తంభాలు పెట్టీ విద్యుత్ తీగలు తొలగించండి అని అధికారులకు ఎన్నో సార్లు చెప్పిన గానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారాని వర్షం కాలం దగ్గర రావడంతో బలమైన ఎదురు గాలుల ఎప్పుడూ వస్తాయా తెలియని పరిస్థితి ఉంటుందని విద్యుత్ అధికారులు స్తంభాలు తెచ్చి విద్యుత్ తీగలు సరి చేయాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.

మహబూబ్‌నగర్.మే25(మీడియా టుడే):-



మహబూబ్‌నగర్ జిల్లా కొయిల్ కొండ మండల కేంద్రము లోని ఆయా గ్రామంలో గల అర్హత కలిగిన పెద్ద ప్రజలకు ప్రభుత్వం కల్పించే ఈ సంక్షేమ పథకం ఒక వరం లాంటిదని కొనియాడారు.ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ఆదేశాల మేరకు కోయిల్ కొండ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 148 మంది లబ్ధిదారులకు రూ. ఒక కోటి 50 లక్షలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం కోయిల్ కొండ రైతు వేదిక లో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు జీ. రవీందర్, మండల నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

### గణపురం ఎస్సై బి అశోక్

భూపాలపల్లి /గణపురం మీడియా టుడే మే 25



గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామం లో నేషనల్ హైవే వద్ద ఆదివారం రాత్రి రోడ్డు దాటుతున్న మొగిలి ఐలయ్య వయస్సు 75 సం తండ్రి నర్సయ్య కులం రాజన్నల వృత్తి కూలి పరకాల నుండి భూపాలపల్లికి వచ్చుతున్న నిస్సాన్ మాగ్నెట్ కారు వేగంగా వచ్చి ఢీ కొనడం వలన తీవ్ర గాయాలు అయ్యి 100 పడకల హాస్పిటల్ భూపాలపల్లి కి తరలించేసరికి అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు ఎస్సై బి అశోక్ తో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహన వివరాలు కనుక్కొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రూ.37.5 కోట్లతో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణకు శ్రీకారం

**- అలుగు తొలగింపు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- త్వరలో పటేల్ కుంట చెరువు అభివృద్ధి పనులకూ హామీ**



ఉప్పల్, మే 25 (మీడియా టుడే ప్రతినిధి): రూ.37.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా సోమవారం చెరువు అలుగు తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. అలుగు కూల్చివేత పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టామని, చెరువు త్వరలోనే ఖాళీ కావడంతో సుందరీకరణ పనులు వేగవంతంగా ప్రారంభమవుతాయని తెలిపారు.చెరువు ఖాళీ చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడంపై నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే త్వరలోనే పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌తో పాటు హెచ్ఎంటి నగర్, బాపూజీ నగర్, సరస్వతీ నగర్, ఇందిరానగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ తదితర ప్రాంతాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్గీయ పి. నర్సారెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొన్న

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 25

మాజీ మంత్రి స్వర్గీయ పి. నర్సారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమ వారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వర్గీయ పి. నర్సారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడిగా పి. నర్సారెడ్డి నిలిచారని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన రాజకీయ ప్రస్థానం, ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ రావు, ఇంద్ర కరణ్ రెడ్డి, వేణు గోపాల్ చారీ, శ్రీ హరి రావు, లైబ్రరీ చైర్మన్ అర్జుమాండ్ అలీ, పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ లు తాహిర్ బిన్ అంబదని, మనలా మోహన్ రెడ్డి, శేఖర్ గౌడ్,మాజీ డీసీసీబీ చైర్మన్ అద్ది భోజ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి మాజీ డీసీసీ సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత.

## వెలిదండలో మహిళా సంఘాల నూతన భవనం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్

మీడియా టుడే గరిడేపల్లి మే 25:

గరిడేపల్లిమండలపరిధిలోని వెలిదండ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘాల సంఘ బంధం భవనాన్ని గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, బలోపేతానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు పొదుపు సంఘాల ద్వారా మరింతగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ యానాల సోమయ్య, గ్రామ మాజీ సర్పంచులు మేకల ధనమ్మ, ఆదూరి కోటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నగాని రాములు , వల్లపుదాస్ రాజు పాల్గొన్నారు.అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నర్సింహారావు, వీఓఏ (వి ఓఏ ) వంగాల మంజుల, వీఓఏ (వి ఓఏ ) వల్లపుదాస్ రాజ్యం, సంఘబంధం అధ్యక్షురాలు దీప, వార్డు సభ్యులు కామల్ల వెంకటి, దుగ్గి తీరపయ్య, మామిడి యల్లమ్మ, కామల్ల లలిత హాజరయ్యారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ళూరి సూర్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామల్ల శ్రీకాంత్, కామల్ల ధైర్ణప్ప, మామిడి కాశి, మేకల నర్సింహారావు, కామల్ల బాలయ్యలతో పాటు వివిధ పొదుపు సంఘాల మహిళా నాయకులు, సభ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో ఐఎంఎస్ భవనాలకు సీఎం శంకుస్థాపన

**103 ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలకు (వర్చువల్) శ్రీకారం**

**13 అంగన్వాడి కేంద్రాలకు (వర్చువల్) ప్రారంభోత్సవం**

**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 25

రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి (వర్చువల్) విధానంలో పండుగ వాతావరణంలో శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు (వర్చువల్) విధానంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, మహిళా సమాఖ్య ల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో 103 ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (వర్చువల్) విధానంలో శంకుస్థాపన చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే 13 నూతన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి కాగా, వాటిని వర్చువల్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్స్ లో ఇంచార్జిల హవా

**పైసలు ఇస్తే లోడ్ లేకుంటే లేదు వరి, మక్కల కొనుగోలు కేంద్రాల్లో అక్రమ వసూళ్లు**

**అక్రమ వసూళ్లలో అధికారుల వాటా ఎంత? - అవస్థలుపడుతున్న రైతులు**

**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



భూపాలపల్లి/ టేకుమట్ల మీడియట్ టుడే మే 25

టేకుమట్ల మండలంలోని ఐకెపి సెంటర్స్ లో సెంటర్ ఇంచార్జిలు హవా చేస్తున్నారని, వరి, మక్కల కొనుగోలు కేంద్రాల్లో పైసలు ఇస్తేనే రైతుల దాన్యాన్ని లోడ్ చేస్తున్నారని, పైసలు ఇవ్వకుంటే రైతుల దాన్యాన్ని లోడ్ చేయకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ మార్కెటింగ్ శాఖ అధికారులకు కూడా వాటా ఇస్తున్నామని బెదిరిస్తున్నారనిఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సెంటర్ ఇంచార్జిలు మార్కెటింగ్ అధికారుల పేరు చెప్పి మరీ రైతుల దగ్గర పైసలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎం చేయలేని అయోమయ పరిస్థితుల్లో రైతులు పైసలు ఇస్తున్నారని, ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత మార్కెటింగ్ అధికారులు నిమ్మకు నీరేత్తి నట్లు వ్యవహరిస్తున్నారని, అక్రమ వసూళ్లలో అధికారుల వాటా ఎంత? అని ప్రశ్నించారు.వర్షాకాలం దగ్గరికి వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడం మూలంగా రైతులు అనేక అవస్థలుపడుతున్నారని ఇకనైనా స్థానిక శాసనసభ్యులు,జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి ఈ అక్రమ వసూళ్లపై విచారణ జరిపించి, రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిలుక కుమార్, గజ్జి రాజయ్య, దాసారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**రైతు గోస.. బీజేపీ భరోసా యాత్రలో**

**రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు,- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాదు మే25 (మీడియా టుడే ప్రతినిధి):

ధాన్యం కొలుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన " రైతు గోస బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా కులకచర్ల మార్కెట్ కమిటీ, గజ్వేల్ ధాన్యం కేంద్రాలను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...45 రోజులు దాటినా గన్నీ బస్తాలు ఇవ్వకుండా , కాంటా పెట్టకుండా, కొన్ని చోట్ల తూకం వేసినా బస్తాలను తరలించేందుకు లారీలు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ సభలో రాహూల్‌గాంధీ రైతు డిక్లరేషన్ పేర అనేక హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. డిక్లరేషన్ పేరుతో హామీలిచ్చి అమ లు చేయని రైతు ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతును కాంగ్రెస్ పార్టీ నిలువునా మోసం చేస్తుందని ఆరోపించారు. మొక్కజొన్న పండించిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందనీ చెప్పారు. రైతుల కష్టాలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ పెద్దలు ఏసీ గదులకు పరిమితం అయ్యారని ఆరోపించారన్నారు.



## ప్రజాకళలతోప్రజలను చైతన్యవంతంచేయాలి

**ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ**

**నేలకొండపల్లి మే25 మీడియా టుడే**



ప్రజా కళల ప్రదర్శన ద్వారా ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయాలని ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశం అధ్యక్షుడు గాదే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య విష సంస్కృతి సాంప్రదాయాల ప్రభావంతో ప్రజా కళల పట్ల ఆదరణ తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా కళలు జానపద వృత్తి కళారూపాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు విషయ సంస్కృతికి వ్యతిరేకంగాఉద్యమించాలని కోరారు.సమావేశంలో ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ ఉపాధ్యక్షులు డేగల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కాల్వకోటేశ్వరరావు, టిడిపి రాములు, సామల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రాయికల్-మీడియా టుడే-మే 25:**



రాయికల్ పట్టణంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రధాన రహదారిపై రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ దర్నా చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యాకు బదులు మొక్కజొన్న పప్పు దినుసులు పండించాలని ప్రభుత్వం చెప్పింది కాని పండిన పంటను కోనుగోలు చేయడం లేదన్నారు. మొక్కజొన్న ప్రతి ఎకరానికి 40క్వింటాళ్లు వస్తాయి ప్రభుత్వం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్తున్నారు, అయితే 25క్వింటాలు కొంటే మిగతా 15 క్వింటాలు ఎటు పోవాలని ప్రశ్నించారు. 25 క్వింటాలకు మద్దతు ధర 2400 ఉంటే బయట 1600 నుండి 1800 ఇస్తున్నారు..ఈ లెక్కన 15క్వింటాలకు క్వింటాల్కు 600 చొప్పున దాదాపుగా 9000 వరకు నష్టపోతున్నారని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించి కొన్నామని...ప్రభుత్వం మారగానే విధానం విధానాలు మాయమైపోయాయని అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సుధీర్ రావు, ఆర్ఐలు రోజు 5 లారీలతో ధాన్యం తరలిస్తామని...కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వటంతో అందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తురగ శ్రీధర్ రెడ్డి, కొయ్యడి మహిపాల్, ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, మారంపల్లి రాణి, గోపి రాజారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన నూతన కార్యవర్గం

**రాయికల్-మీడియా టుడే-మే 25:**



రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం శ్రీ విఘ్నేశ్వర ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎస్సై సుధీర్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజు, కోశాధికారి నాయిని శివకుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సామల్ల వేణు, కట్టెకోల రంజిత్, సామల్ల కార్తీక్, తాళ్ళ సురేష్, కేలేటి ప్రవీణ్, పారిపెల్లి నరేందర్, ఏఎస్సై దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డంతా బురదమయం

### -పందులకు ఆవాసం

**రాయికల్-మీడియా టుడే-మే 25:**



రాయికల్ పట్టణంలో పలు వార్డుల్లో తాగునీటి కోసం పైపులైను వేశారు. కాని వేసిన పైపులైను పనులను మున్సిపల్ అధికారులు పట్టించు కోకపోవ డంతో నీరు వదిలిన ప్రతిసారి రోడ్డంతా బురదమయం అవుతుంది. 9వ వార్డులో రోడ్డుపై నిలిచిన నీటిలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లకు సరఫరా అయ్యే నీరు తక్కువ... రోడ్లపై పారేది ఎక్కవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లీకేజీలకు మరమ్మతులు చేపట్టి ఇండ్లకు తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించిన సర్పంచ్

**అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలుక పెళ్లి రమేష్**

**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే మే 25**



గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో కోడిశలకుంట లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ సందర్శించి వారికి పని ప్రదేశంలో ఉండవలసిన వసతులు తాగునీటి సౌకర్యం నీడ సౌకర్యం ప్రథమ చికిత్స పెట్టే సౌకర్యం హాజరు పట్టిక ప్రతిరోజు సంతకాలు పెట్టాలి కనీస వేతన డబ్బులు సరిగ్గా వేస్తున్నారా కూలీలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఎండ తీవ్రంగా ఉండటంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాజశ్రీ కాంగ్రెస్ పార్టీ శాఖా అధ్యక్షులు కొడారి రవీందర్ ఆశా వర్కర్ సంధ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# ఏడవ రోజు చేరుకున్న ఐకెపి వివో ఏల సమ్మె




**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే మే 25**

గణపురం మండల కేంద్రంలో ఐకెపి వివో ఎ లా రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు ఏడవ రోజు సమ్మె చేయడం జరుగుతుంది గత 20 సంవత్సరాల నుండి ఐకెపి సర్ఫ్ డిపార్ట్మెంట్లో కొనసాగుతున్నాను గ్రామస్థాయిలో ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సంఘాలుగా ఏర్పాటు చేసి ప్రతి సభ్యురాలు చేత పొదుపులు కట్టించి వారికి బ్యాంకు నుండి రుణాలు సంఘం నుండి అంతర్గత రుణాలు ఇస్తూ వాటిని ఆర్థిక బలోపేతానికి ఉపయోగించేతట్టు చూస్తూ సంఘ మీటింగ్ల గ్రామ సంఘం మీటింగ్ లో పెట్టుకుంటే వారికి సంఘం యొక్క లాభాల గురించి తెలియపరుస్తూ ప్రభుత్వం చేపట్టే ఆర్థికపరమైన పనులను వారికి తెలియపరుస్తూ వడ్డీ లేని రుణాలను చీరల పంపిణీ వృద్ధుల సంఘాలు వికలాంగుల సంఘాలను తయారు చేయిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారికి మన ధైర్యాన్నిస్తూ బాల్య వివాహాలను చేయొద్దని చెప్పుచు చిన్నపిల్లలను చదివించాలని అనేక ర కమైన సందులో మేము చేస్తున్నాను నాకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం 5000 రూపాయలు ఈ జీవితం నాకు సరిపోతాలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సమ్మె చేయడం జరిగింది అప్పుడు సమ్మె సమయములో వచ్చి ఇప్పుడున్న మంత్రి సీతక్క సమ్మెకు వచ్చి మా ప్రభుత్వం వచ్చినాక వివో ఏ 20వేల జీతం ఇస్తాను మీకు హెచ్ఆర్ పాలసీ వర్తింపచేస్తామని చెప్పడం జరిగింది ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు అయింది అయినా కూడా మా గురించి పట్టించుకోవడం లేదు అని మన రాష్ట్ర కమిటీ జేఏసీ వారు సెల్ఫ్ సీఈఓ మేడంను అడగడం జరిగింది నా యొక్క జీతాలు పెంచమని మేడం కాలయాపన చేయడం వలన మేము మా యొక్క డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుంది మా యొక్క డిమాండ్లు వివో ఏ కనీస వేతనం 20000 చేయాలి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలి వివోఏ ఆరోగ్య సాధారణ భీమా 20 లక్షలు కల్పించాలి జాబ్ సౌకర్యం కల్పించాలి 58 జీవోను సవరించాలి అర్హత ఉన్న వివోఏలను సిసిలుగా నియమించాలి హాలో అనే డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుంది డిమాండ్లు నెరవేర్చి వరకు సమ్మె చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో వివో ఏలు గుండ సంపత్ శారదా రేణుక సంపత్ రాజు రంగనాథస్వామి స్వర్ణలత దీప స్వప్న రమా సునీత సావిత్రి రమ సంగీత లుపాల్గొనడం జరిగింది

## తెలంగాణ వ్యాప్తంగా 8,000 మహిళా భవనాలకు

# వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 25

మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు.సోమవారం తెలంగాణ సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 8,000 మహిళ భవనాల నిర్మాణానికి వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యమంత్రి బటన్ నొక్కి భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దనసరి అనసూయ సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ ః గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, మహిళా, శిశు అభివృద్ధి ః సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య, మహిళా ః శిశు అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేయడం సంచలనాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటి వరకు ఇందుకోసం రూ.10 వేల కోట్లకు పైగా ఆర్టీసీకి చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణాన్ని అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నించినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి అనే సంకల్పంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు.మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్‌లో 553 కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకే అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రస్తుతం రూ.5 లక్షలుగా ఉన్న బ్యాంక్ లింకేజీ రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు.

ఇప్పటి వరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు మహిళా సంఘాలకు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందన్నారు. మహిళలు తీసుకున్న ప్రతి రూపాయిని నిజాయితీగా తిరిగి చెల్లిస్తున్నారని కొనియాడారు.మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గోదాములు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం అవసరమైతే 100 ఎకరాల వరకు భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైస్ మిల్లులు, గోదాముల కోసం ప్రభుత్వ భూములను అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాలే ధాన్యం కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేస్తామని వెల్లడించారు.మహిళా శక్తి సూపర్ బజార్లను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేయాలని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. నాణ్యమైన వస్తువులు మహిళా శక్తి సూపర్ బజార్లలో లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సూపర్ బజార్ల కోసం ప్రభుత్వ భూములను తక్కువ ధరకు లీజుకు ఇస్తామని తెలిపారు. డీమార్ట్, బిగ్ బజార్‌ల కంటే మెరుగైన సూపర్ బజార్లుగా మహిళా శక్తి సూపర్ బజార్లు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరలను అందిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన చీరల నాణ్యతపై విమర్శలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ఎంతో నాణ్యంగా ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని, చిలుకపచ్చ రంగులో కొత్త డిజైన్లతో చీరలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.కొంతమంది మహిళలను చిన్నచూపు చూస్తున్నప్పటికీ, మహిళల శక్తిని ఎవరూ అంచనా వేయలేరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని తెలిపారు.అనంతరం మహిళా సంఘాలకు అందించనున్న ఇందిరమ్మ చీరల డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేశారు.ఈ వర్చువల్ సమావేశానికి మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి హాజరయ్యారు.

**జిల్లాలో మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

వీసీ అనంతరం మహిళా సమాఖ్య సభ్యులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... జిల్లాలో మహిళలని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. మహిళలు విభిన్న వ్యాపారాలైన పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, గోడౌన్, రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్, క్యాంటీన్లు, మరిన్ని వ్యాపార లక్ష్యాలతో ముందుకు వస్తే భూమి కేటాయించడానికి, లోన్లు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని , మహిళలందరూ ముందుకు వస్తే వారికి అన్నీ అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలందరూ వివిధ వ్యాపార భాగస్వామ్యం కోసం ముందుకు వచ్చి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా సంరక్షణ కోసం ప్రతిజ్ఞ చేసి ,న్యూట్రిషన్ స్టాల్స్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి బోనాల పండుగ



**రాయికల్-మీడియా టుడే-మే 25:**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి బోనాల పండుగ నిర్వహించారు. ఓగ్గుడోలు చప్పుల మధ్య,ఢమరుక మోతలనడుమ మల్లికార్జున స్వామి నామ స్మరణతో మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి,ఊరేగింపుగా బోనాలను తీసుకు వచ్చి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేసి, ఆలయం ముందు మల్లన్న పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివసత్తులు పునకాలతో మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గురు మల్లారెడ్డి, వేల్పుల చిన్న నర్సయ్య, వార్డు సభ్యులు గోనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, ఎట్టం గంగారెడ్డి యాదవ్, గోనె బుచ్చ న్న యాదవ్, వేల్పుల స్వామి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, వేణు, మ్యాకల రాజేష్,మహేష్, రాజం, కమలాకర్, తిరుపతి, భూమయ్య, మహేష్,యువ యాదవ యూత్, సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103